పట్టభద్రుల ఉపఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి.ప్రావీణ్య శనివారం తెలిపారు. మే 27న వరంగల్ జిల్లాలో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగనున్నదని అన్నారు. జిల్లాలో మొత్తం 43 వేల 812 మంది పట్టభద్రుల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని అన్నారు. ఇందులో 27 వేల 38 మంది పురుషులు, 16 వేల 774 మంది స్త్రీ లు ఉన్నారని తెలిపారు. జిల్లా పరిధిలో పట్టభద్రుల ఓటర్లందరికి ఓటర్ సమాచార స్లిప్పు లు పంపిణీ చేశామని అన్నారు. వరంగల్ జిల్లావ్యాప్తంగా 11 రూట్లు, 23 లోకేషన్లు, 59 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, వరంగల్ మండలంలో 21 , ఖిలా వరంగల్ మండలంలో 10,గీసుగొండ 4, సంగెం మండలంలో 3, నర్సంపేట మండలం లో 5, నెక్కొండ,పర్వతగిరి, రాయపర్తి, వర్ధన్నపేట, కానాపూర్, చెన్నారావుపేట, నల్లబెల్లి, దుగ్గొండి మండలాలలో రెండు పోలింగ్ కేంద్రాల చొప్పున ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మే 27న జరుగ నున్న పోలింగ్ లో ప్రతి ఒక్క పట్టభద్రుల ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో కోరారు.

12 రకాల గుర్తింపు కార్డులతో ఓటు హక్కు

ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) లేకుంటే 12 రకాల ప్రత్యామ్నాయ ఫోటో గుర్తింపు కార్డులలో ఏదో ఒకదానిని చూపెట్టి తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఎలక్షన్ కమీషన్ కల్పించిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎపిక్ కార్డు లేని వాళ్ల ఆధార్ కార్డు, ఎంజిఎన్ఆర్ఇజిఎ. జాబ్‌కార్డు, బ్యాంకు, పోస్ట్ ఆఫీస్ వారిచే జారీ చేసిన పాస్ పుస్తకాలు, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆరోగ్య భీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ఎన్.పి.ఆర్. కింద ఆర్జిఐ జారీ చేసిన స్మార్ట్‌కార్డు, పాస్ పోర్ట్, ఫోటో తో కూడిన పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పిఎస్యులు, పబ్లిక్ లిమిటెడ్ సంస్థల ఉద్యోగులకు ఫోటోతో జారీ చేసిన ఐడి కార్డు, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు జారీ చేసిన ఐడి కార్డు, ప్రత్యేక వైకల్యం ఐడి కార్డులతో ఓటు వేయ వచ్చని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
ఆదివారం | మే 26, 2024 | www.navatelangana.com

తొలకరి జల్లులతో విత్తనాల ధరలు పిరం



- బ్లాక్ మార్కెట్లోకి తరులుతున్న విత్తనాలు
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ
- రైతుల జేబులకు చిల్లు

నవతెలంగాణ-వరంగల్

తొలకరి జల్లులు పడగానే రైతులు సీడ్స్ దుకాణాల ఎదుట బారులు తీరడంతో ఇదే తడువుగా భావించి దుకాణాల యాజమాన్యాలు విత్తనాలను అధిక ధరలు అమ్ముటకు బ్లాక్ మార్కెట్లకు తరలించి విత్తనాలు దుకాణాల్లో అందుబాటులో లేవని ప్రచారాన్ని భారీగా చేస్తూ అధికధరకు అమ్ముకొనుటకు రంగంసిద్ధం చేసు కుంటున్నారని పలు వురు చర్చించుకుంటున్నారు. ఇంతతతంగం జరుగుతున్నప్పటికీ వ్యవసాయ అధికారులు నాసిరకం విత్తనాలను నియంత్రించడంలో పాటు అధిక ధరలకు అమ్ముతున్న దుకా ణాలపై కనీసం కన్నెత్తి చూడని దుస్థితి నెలకొంది. అధికారులు మాత్రం రైతులందరికీ సరిపడా విత్తనాలు సీడ్స్ షాపులలో అందుబాటులో ఉన్నాయని కాగితం పైన లెక్కల్లో వ్యవసాయశాఖ అధికారులు చూపెట్టడం గమనార్హం. క్షేత్రస్థాయిలో సీడ్స్ దుకాణాల్లో విత్తనాలు ఎక్కడ అందుబాటులోకి లేకపోవడం వల్ల రైతులు విత్తనాలు అధికధరలు చెల్లించి కొనుగోలు చేయటం వల్ల విత్తనా లు పెట్టే సమయం వరకే వేల రూపాయల ఖర్చవు తుందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత తతంగం జరిగిన సంబంధించిన వ్యవసాయ అధికారులు మాత్రం చోద్యంగా చూస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు. నాసిరకం విత్తనాల వల్ల ఆరు నెలల తర్వాత పత్తి, మిర్చి, వంటి ఇతరత్రా పంటలకు పూత రాక పోవడంతో రైతులు నాసిరకం విత్తనాలు పెట్టా మనే విషయం తెలుస్తుందని అప్పటివరకు పెట్టిన పెట్టుబడి రాకపోవడంతో రైతులు మనస్థాపానికి గురై ఆత్మహత్యలు చేసుకుంటున్న దుస్థితి నెలకొని ఉంది.

గత సంవత్స రంలో విత్తనాలు ఎక్కువ ప్యాకెట్లు రాలేదని బ్లాక్ మార్కెట్లో సుమారు 450 ఉన్న విత్తన ప్యాకెట్ ను ఎలాంటి రసీదు లేకుండానే సుమారుగా రూ.2500లకు విత్తనాల ప్యాకెట్ ను రైతులు కొనుగోలు చేశారనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ ఏడాది కూడా అదే తంతు కొనసాగుతున్నదనే వాదనలు వినవ స్తున్నాయి. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు నాణ్యమైన విత్తనాలు రైతులందరికీ అందేవిధంగా చూడాలని రైతులు కోరుకుంటున్నారు

మూగబోయిన రైతు వేదికలు

రైతులకు అవగాహన సదస్సులు శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేసేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాలలో రైతు వేదికలను సుమారు మూడు ఏళ్ల కిందట ఒక్కొక్క రైతు వేదికకు



సుమారు రూ.22 లక్షల తో నిర్మాణాలు చేసినప్పటికీ, అందులో రైతులకు శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతు వేదికలు నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. అందువల్ల కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అయ్యిందని వాపోతున్నారు. సాగుబాటుకు ముందే రైతులకు భూమిని చదును చేసే విషయంలో విత్తనాలు, ఎరువులు, పంటలకు పడుతున్న చీడపీడలు, తెగుళ్లను నివారించేందుకు, ఆధునిక సాంకేతిక పరికరాలపై రైతులకు కనీసంశిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడంపట్ల పూర్తిగా అధికారులు నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ఏవి నాణ్యమైనవో, ఏవి నకిలీవో..! : పేరయ్య, రైతు వంచనగిరి



నాకు ఐదు ఎకరాల పది గుంటల భూమి ఉంది.ప్రతి ఏడాది విత్తనాలు మార్కెట్లోకి తక్కువ పాకెట్లు వచ్చాయని ముందుగానే విత్తనాలు అధిక ధరలకు అమ్ముతున్నారు. విత్తనాలు ఏవి నాణ్యమైనవో ? ఏవీ నకిలివో గుర్తించడంలో పెద్దసవాలుగానే మారుతుంది. పత్తి, మిర్చిపంటలు పూతకు వచ్చే సమయం తర్వాతనే నాణ్య మైనవో నకిలీవో తెలుస్తది.నాసిరకం విత్తనాలు ఐతే అప్పటి వరకు పెట్టినపెట్టుబడి వృథాఅవుతుంది. విత్తనాలు అమ్మిన షాప్ యాజమానును అడుగుతే నాకు ఏమి తెలువదంటూ చేతులు ఎత్తేస్తున్నారు. నాసిరకం విత్తనాలను అమ్మకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

కాగితాలకే పరిమితమైన విత్తనాల ప్యాకెట్లు : శ్రీనివాస్, తెలంగాణ రైతు సంఘం అధ్యక్షుడు



వ్యవసాయ అధికారులు నాణ్యమైన విత్తనాలు వివిధ దుకాణాల్లో ఉన్నాయని కాగితాలలో లెక్కలు చూపుతున్నారు కానీ క్షేత్రస్థాయిలో విత్తనాలు తక్కువ ప్యాకెట్లు వచ్చాయని ఎక్కువగా ప్రచారం జరుగుతుంది. అందువల్ల మార్కెట్ నిర్ణయించిన ధర కంటే ఎక్కువ ధర పెట్టి విత్తనాలను కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఉంది. ప్రభుత్వమే రైతులకు సబ్సిడీ రూపంలో నాణ్యమైన విత్తనాలు అందించితే సుమారు రైతులు పెట్టే పెట్టుబడిలో 50 శాతం రైతుకు పెట్టుబడి తగ్గుతది.పంటల సాగు చేయటంలో మొదటగా విత్తనాలు ఎంచుకునే విధానమే ముఖ్యమైన ఘట్టం.

అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయండి

- వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

అమ్మ ఆదర్శ పాఠశాలల అభివద్ధి పనులను పాఠశాలలు ప్రారంభం కాకముందే పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, డిఆర్డిఓ కౌసల్యదేవిలతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించి నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయు టకు పలు ఇంజనీరింగ్ అధికారులకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఆదర్శ పాఠశాలల కమిటీలచే గుర్తించిన 459 ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపట్టగా ఇప్పటికే 131 పాఠశాలలో అభివృద్ధి సుందరీకరణ పనులు పూర్తయ్యాయని, మిగతా పాఠశాలల్లో కొనసాగుతున్న పనులు వివిధ పురోగదశలో ఉన్నాయని, వాటిని త్వరితగ తిన పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్షలో ఇంజ నీరింగ్ అధికారులు సంజయ్ కుమార్, రవికిరణ్, సారంగం, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఉపఎన్నికలో ఓటు వేయడం ఎలా ?

నవతెలంగాణ-వరంగల్

వరంగల్-ఖమ్మం-నల్గొండ శాసన మండలి పట్ట భద్రుల ఉప ఎన్నిక సందర్భంగా ఓటర్లు ఓటు వేసే సందర్భంగా చేయదగినవి, చేయకూడని అంశాల పై జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి. ప్రావీణ్య వివరంగా తెలియజేశారు. ఓటర్లు వారు ఓటు వేసే అభ్యర్థికి ఎదురుగా బ్యాలెట్ పేపర్‌తోపాటు ఎన్నికల సంఘం ద్వారా సరఫరా చేయబడిన వాయిలెట్ స్కెచ్ పెన్‌ను మాత్రమే ఉపయోగించాలి. ఓటరు ఓటు వేసేందుకు ఎంచుకున్న అభ్యర్థికి ఎదురుగా 1, లేదా 2, లేదా 3, 4 ప్రాధాన్యత క్రమంలో మాత్రమే అంకెల రూపంలో పేర్కొనాల్సి, మొదటి ప్రాధాన్యత ఓటు కింద 1వ అంకెను, ఒక అభ్యర్థికి ఎదురుగా ఉన్న స్థలంలో మాత్రమే మార్కు చేయవలసి ఉంటుందని, ఎంతమంది అభ్యర్థులు పోటీలో ఉన్నప్పటికీ, బ్యాలెట్ పేపర్ లో పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లకు ఎదురుగా 1,2,3, వంటి అంకెల రూపంలో మాత్రమే ప్రాధాన్యత క్రమంలో ఓటువేయాలి. ఓటర్లు ఓటు వేసేటప్పుడు పోటీలో ఉన్న అభ్యర్థులకు ఎదురుగా భారతీయ సంఖ్యలైన 1,2,3, మార్క్ చేయాలని పేర్కొన్నారు. బ్యాలెట్ పేపర్ పై ఇద్దరు అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు 1వ సంఖ్య ఇవ్వకూడదు. బ్యాలెట్ పేపర్ పై సంతకం చేయడం, లేదా ఇనిషియల్ వేయటం, పేరు, అక్షరాలు వంటివి రాయకూడదు. ఓటరు బ్యాలెట్ పేపర్‌పై 1,2,3,4,5 సంఖ్యల రూపంలో మాత్రమే ప్రాధాన్యతను ఇవ్వాలని, ఓటరు బ్యాలెట్ పేపర్ పై పదాల రూపంలో, వన్, టూ, త్రీ అని ప్రాధాన్యత రాయ కూడదు. అలాగే బ్యాలెట్ పేపర్ పై రైట్‌మార్క్ టిక్ చేయడం లేదా ఇంటు మార్కు పెట్టడం వంటి వి సైతం చేయకూడదు. ఒకే అభ్యర్థికి రెండు ప్రాధాన్యతలు ఇవ్వకూడదు. ఉదాహరణకు ఒకే అభ్యర్థికి 1,2 సంఖ్యలు వేయకూడదు.

బ్యాలెట్ పేపర్ పై అభ్యర్థికి కేటాయించిన స్థలంలో మాత్రమే 1,2,3, అంకెలు వేయాలి. అనుమానాస్పదంగా ఇద్దరు వ్యక్తులకు వర్తించేలా నంబర్ మార్కు చేయకూడదని తెలిపారు.

విత్తన షాపులపై నిరంతరం నిఘా పెట్టాలి



నవతెలంగాణ-కాశిబుగ్గ

రైతుకు విత్తనాలు అమ్మే షా పులపై నిరంతరం నిఘా ఉంచి నకిలీ విత్తనాల దందాను అరికట్టాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తెలంగాణ రైతుసంఘం విజ్ఞప్తి మేరకు శనివారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు విత్తనాల షాపులలో తనిఖీలు నిర్వహించడంపై శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏట విగ్నేష్, రైతు సం ఘం నాయకులు రవీందర్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నాటకాలతో ప్రజలు చైతన్యం

- ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కృష్ణ



నవతెలంగాణ-కాశిబుగ్గ

నాటకాల ద్వారా ప్రజలు చైతన్యవంతులు అవుతారని ప్రజానాట్య మండలి వరంగల్ జిల్లా కార్యదర్శి దామేర కృష్ణ అన్నారు. శనివారం శివనగర్ లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్ 81వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగా కార్మిక సంఘ నాయకుడు గన్నారపు రమేష్ జెండా ఆవిష్కరించారు. అనంతరం గన్నవరపు రమేష్, దామేర కృష్ణ మా ట్లాడారు.ఈ కార్యక్రమంలో పీఎన్ఎం ప్రతినిధులు రాంపల్లి నరేష్, ఆరెల్లి రవి, మున్ని,సాంబలక్ష్మి, సుప్రియ, హరిబాబు, వెంకటాద్రి, మస్తాన్ పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీ, అవినీతి బీఆర్ఎస్‌ను ఓడించండి

నవతెలంగాణ-నర్సంపేట

మతోన్మాద బీజేపీ, అవినీతి బీఆర్ఎస్ బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థులను ఓడించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ కోరారు. శనివారం పట్టణంలో సీపీఐ సమావేశంలో రమేష్ మాట్లాడుతూ సీపీఐ, సీపీఐ(ఎం) బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను పట్టభద్రులు అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కేంద్రంలో పదేండ్లు అధికారంలో ఉన్న బీజేపీ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. యేడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రయివేటు శక్తులకు అప్పగించి లక్షలాది ఉద్యోగాలు లేకుండా చేసి నిరుద్యోగులకు అన్యాయం చేసిందన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అక్కపెల్లి రమేష్, జిల్లా సమితి సభ్యులు గడ్డం యాకయ్య, మియాపురం గోవర్ధన్, పాల కవిత, శైలజ, మమత, గడ్డం నాగరాజు, వడ్లకొండ స్వామి, హంస మంజుల తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డిని గెలిపించండి

నవతెలంగాణ-నర్సంపేట

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని బీఆర్ఎస్ పట్టణాధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ కోరారు. శనివారం పట్టణంలోని 9,10,19వార్డుల్లో పలువురు పట్టభద్రులను కలుకొని ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ క్లస్టర్ ఇన్‌చార్జి బండి రమేష్, 10వవార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్, మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, పట్టణ నాయకులు బీరం నాగిరెడ్డి, 148వ, 149వ బూత్ కన్వీనర్లు దేవోజు హేమంత్, బొల్లపల్లి కమల్, 14వ,24వ వార్డుల అధ్యక్షులు నాయిని వేణు, పెరుమండ్ల రవి, సందీప్, రవీందర్, శ్రీశాంత్‌లు పాల్గొన్నారు.

పట్టణ ప్రాంత మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

- ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్.రత్నమాల



నవతెలంగాణ-వరంగల్

పట్టణప్రాంత మహిళకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఐద్వా రాష్ట్రసహాయ కార్యదర్శి నలి గంటి రత్నమాల అన్నారు. శనివారం లక్ష్మీపురం ప్రాంతంలో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఏరియా సమావేశం ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు దురిశెట్టి వెంకటలక్ష్మి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలకు ఉపాధి కల్పించి ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంపూర్ణంగా విఫలం చెందాయన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని డ్వాక్రా మహిళలందరికీ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చేసిన వాగ్దానాలు ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదు.మోడీసర్కారు పదేళ్ల పాలనలో పట్టణ ప్రాంత మహిళలపైన వారి స్థితిగతులపై ఎలాంటి ప్రణాళికలలు రూపొందించిన దాఖలాలు లేవన్నారు. పైగా గ్రామీణ ప్రాంతంలో ఉన్న ఉపాధి అవకాశాలకు తూట్లు పొడుస్తూ ఉన్న ఉపాధిని తగ్గించిందన్నారు. ఇలా మహిళా ఉపాధిపై ఏమాత్రం చిత్తశుద్ధి లేని బిజెపి ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే గుణపాఠం చెబుతారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 1.5 కోట్లమంది మహిళల్లో దాదాపు 80శాతం మంది పేదరికంలోనే మగ్గుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు వడ్డీలేని రుణాలు ఇస్తామని, డ్వాక్రా మహిళలందరికీ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, రూ. 5 లక్షల నుండి రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని ప్రజలందరికీ ఇల్లు లేని పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని చేసిన వాగ్దానాలు నీటి మూటలుగా మారాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం మహిళా ఓట్లు దన్నుకోడానికే ఆచరణలో అమలు కాని వాగ్దానాలు చేసిందన్నారు. గనుకనే ప్రజలు సరియైన గుణపాఠం చెప్పారన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వంగా కాంగ్రెసు ప్రభుత్వం చేసిన ఆరు గ్యారెంటీలైన వాగ్దానాలు ఉచిత బ స్సు ప్రయాణం ఉచిత విద్యుత్తు రూ.500లకే వంట గ్యా స్ అమలు చేయడం హర్షణీయమన్నారు.

మహిళలకు పట్టణంలో ఉపాధి సమస్య తీవ్రంగా పరిణ మించిందని ఉపాధి సమస్యపై అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఆలోచించి మహిళలందరికీ ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అనూష, ఈసంపెల్లి మంజుల, ఏనుగుల కల్పన, పద్మక్క, ఎలిషా సంగీత,జ్యోతి, సేమియం తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాల ప్రజలను చులకనగా చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



నవతెలంగాణ-గీసుగొండ

అన్ని వర్గాల ప్రజలను చులకనగా చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డిని గెలిపించి తగిన గుణపాఠం చెప్పాలని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండలంలోని ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఐదు నెలల్లో వచ్చిన మార్పు శూన్యమని, అన్నివర్గాల ప్రజలకు అన్యాయం చేశారని కాంగ్రెస్ పై మండిపడ్డారు.ఎన్నో ఉన్నత చదువులు చదివి అమెరికాలో ఉన్నత కొలువులు చేసి ప్రజాసేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి వచ్చిన రాకేశ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గీసుగొండ జడ్పిటిసి పోలీసు ధర్మారావు,నిమ్మగడ్డ వెంకన్న,చల్ల వేణుగోపాల్ రెడ్డి,అంకతి నాగేశ్వరరావు,గోలి రాజయ్య,సుంకరి శివ, గుర్రం రఘు యూత్ నాయకులు శిరిసే శ్రీకాంత్,కోట ప్రమోద్, మంద రాజేందర్, ఐలోని అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి గెలుపు కోరుతూ.. మండలలోని అయోధ్యనగర్, అశోక నగర్, దబ్బీర్ పేట గ్రామాలలో నర్సంపేట నియోజవర్గ ఎమ్మెల్సీ ఇన్చార్జి రవీందర్ రావు, మండల ఎమ్మెల్సీ ఇంచార్జ్ షేక్‌మస్తాన్, వేల్పుల లింగయ్య ఆధ్వర్యంలో మండల నాయకులు జోరుగా ప్రచా రాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఉన్న గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కి మొదటి ప్రాధాన్యత ఇచ్చి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అశోకనగర్ గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు ఉచ్చ యాదగిరిరావు, క్లస్టర్ బాద్యులు నాగేశరావు, నీలారపు రమేష్, బాధ్యులు ప్రవీణ్, సంపత్, రాజు,ఉడుగుల విష్ణు, సురేష్, శేఖర్, పవన్, బుర్ర సురేష్, దంతలా అమరనాథ్, రవీందర్,సురేష్ ,అయోధ్య నగర్ మాజీ సర్పంచ్ అశోక్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : పట్టభద్రుల ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థి గా పోటీ చేస్తున్న ఏనుగుల రాకేష్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కోరారు.మండల కేంద్రంలో శనివారం పార్టీ ముఖ్య నాయకులు, ఇంచార్జి లతో జరిగిన సమీక్షా సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మీకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటే పట్టభద్రుల ఎమ్మెల్సీగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డిని మీరు గెలిపించాలని కోరారు.అప్పుడు మీ తరపున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, నిలదీస్తూ, నిరుద్యోగ సమస్యలపై ప్రశ్నించే తత్వం కలిగిన రాకేష్ రెడ్డిని గెలిపించి శాసన మండలికి పంపిద్దామన్నారు. ఈ కార్యక్రమం లో వర్ధన్నపేట నియోజకవర్గ గ్రాడ్యుయేట్ ఎన్నికల ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మండల పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి ఎంపిటిసి మాడుగుల రాజు ఆధ్వర్యంలో శనివారం పర్వతగిరి మండల కేంద్రంలో గ్రాడ్యుయేట్స్ ఓటర్లను కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండలం లోని కొంకపాక,కల్లెడ,జమాల్ పురం,చింత నెక్కొండ గ్రామాల్లో రాకేష్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు.

పంటల యాజమాన్య పద్ధతులతో దిగుబడులు సాధ్యం : ఏవో

నవతెలంగాణ-నెక్కొండ

రైతులు పంట సాగులో మెలకువలతో కూడిన యాజమాన్య పద్ధతులను పాటిస్తే రైతు ఆశించిన దిగుబడులు సాధ్యమవుతాయని మండల వ్యవసాయ అధికారి నాగరాజు అన్నారు. విత్తనాల కొనుగో ళ్లలో రైతులకు నెక్కొండ వ్యవసాయాధికారి రైతులకు పలు సూచనలు చేశారు. రైతులు విత్తనాలను త్రైసెన్స్ కలిగి వున్న డీలర్ల నుండే కొనుగోలు చేయాలని, విత్తనాలు కొనుగోళ్ల సమమంలో బిల్లులను తప్పనిసరిగా విత్తన ప్యాకెట్లు, సంచులను, బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు రైతులు తమ వద్దనే భద్రపరచుకోవాలన్నారు. వ్యాపారులు విడిగా అమ్మే విత్తనాలను రైతులు ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేపట్టరాదన్నారు. విత్తన ప్యాకెట్లు, సంచులపై లెబుల్స్ వున్న విత్తనాలను మాత్రమే కొనుగోలు చేపట్టాలన్నారు. బీటి-3 ప్రత్తి విత్తనాలకు అనుమతి లేనందున ఎట్టి పరిస్థితులో పంటసాగులో ఆ విత్తనాలను వినియోగించరాదన్నారు. రైతులకు మార్కెట్లో లభ్యమయ్యే విత్తనాలు ఒకె కంపెనీ విత్తనాల కోసం చూడకుండా, అన్ని రకాల పత్తి విత్తనాలను వాడుకోవాలని, అన్ని రకాల ప్రత్తి విత్తనాలు ఇంచుమించు ఒకె దిగుబడిని ఇస్తాయన్నారు. రైతులు పాటించే పంటలు యజమాన్య పద్ధతులను అనుగునంగా పంట దిగుబడులలో తేడా వస్తాయన్నారు.

మొక్కలు నాటడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలి

- బల్దియా కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే



నవతెలంగాణ-వరంగల్

నగర పరిధి లోని చెరువు గట్ల వెంబడి మొక్కలు నాటడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు.శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం లో హార్టికల్చర్ అధికారులతో ఏర్పా టు చేసిన సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధిలోని నీటి వనరులను చెరువులు, కుంటలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉంద ని ఇందుకోసం చెరువు గట్ల వెంబడి మొక్కలను నాటాలని ఇందు కోసం తక్కువ సమయం లో ఏపుగా పెరిగే మొక్కలను ఎంపిక చేయాలని ఈ క్రమం లో ఔషద గుణాలు, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే ఎకో ఫ్రెండ్లీ లక్షణాలు గల మొక్కల ఎంపిక కు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.బల్దియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీల పురోగతి హార్టికల్చర్ అధి కారి కమీషనర్ కు తెలియజేస్తూ నగర వ్యాప్తం గా 7 నర్సరీలను నిర్వహిస్తున్నామని ఈ సంవత్సరం మొత్తం మొక్కల లక్ష్యం 5 లక్షలు కాగా ప్రస్తుతం నర్సరీల్లో గత ఏడాది సిద్ధం చేసిన మొక్కలు 1.80 లక్షలు ప్రస్తుతం 1.50 లక్షలు మొత్తం 3.30 లక్షల మొక్కలు అందుబాటు లో ఉన్నాయని హెచ్ఎం డిఏ వారి సహాకారం తో తెల్లాపూర్ నర్సరీ నుండి 1.50 లక్షల మొక్కలు త్వరలో నగరానికి చేరుకొనున్నాయని ప్రజలకు పంపిణీ చేయడానికి హెూం స్టేడ్ మొక్కలు కూడా సిద్ధంగా ఉన్నాయని తెలియజేశారు.

అనంతరం కమీషనర్ మాట్లాడుతూ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారి తో సమన్వయం చేసుకొని బ్యాంబో మొక్కలు అందజేసేలా వారికి లెటర్ రాయాలని నర్సరీల్లో మొక్కలను పెంచడానికి వీలుగా లక్ష బ్యాగులు తెప్పించుకొని సిద్ధంగా ఉండాలని నగర వ్యాప్తం గా మొక్కలు నాటే నీటి వనరులున్న ప్రాంతాల్లో పర్యటించి మొ క్కలు నాటడానికి అనువైన ప్రాంతాలను గుర్తించి వాటి సమాచారం అందజేయాలని హార్టికల్చర్ అధికారిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హార్టిక ల్చర్ అధికారి రమేష్ హార్టికల్చర్ అసిస్టెంట్లు ప్రిన్సి, అశ్విని, ప్రవళిక, అనూహ తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేరాలంటే బీఆర్ఎస్‌కు ఓటు వేయాలి

రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



నవతెలంగాణ-రాయపర్తి

బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపిస్తే ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరడానికి ప్రజల తరపున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాడని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయా కర్ రావు అభివర్ణించారు. శనివారం మండల కేంద్రంలోని ముఖ్య నాయకులతో ఆయన మాట్లాడుతూ విద్యావంతుడైన యువకుడు రాకేష్ రెడ్డికి పట్టభద్రులు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఎన్నికల ఇంఛార్జీలు రసమయి బాల కిషన్, చెల్మెడ లక్ష్మి నరసింహ రావు, మండల పార్టీ ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు నర్సింహా నాయక్, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, బిల్లా సుధీర్ రెడ్డి, ఆకుల సురేందర్‌రావు, కుందూరు రామచంద్రా రెడ్డి, పూస మధు, ముత్తడి సాగర్‌రెడ్డి, చెవ్వు కాశీనాథం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ వ్యాప్తంగా మరో గ్రంథాలయ ఉద్యమం

నవతెలంగాణ-నర్సంపేట

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మరో గ్రంథాలయ ఉద్యమం చేపడుతున్నట్లు లీడ్ గ్రంథాలయ నిర్వాహకులు కాసుల రవికుమార్ తెలిపారు. శనివారం రవికుమార్ ఉద్యమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. గ్రంథాలాయాలను ఏర్పాటు చేసుకోవాలనే ఉత్సాహాన్ని చూపిస్తున్న మిత్రులను కలుసుకొని వారిని ప్రోత్సహించడానికి ఉపయోగపడుతందని తెలిపారు. రేపు 9 గంటలకు ఆర్అండ్‌బీ గెస్ట్ హౌజ్ నుంచి యాత్ర ప్రారంభిస్తామన్నారు. ఇందుకోసం విద్యావంతులు, ప్రోత్సాహులు, పాఠాకులు విజయవంతం చేయాలని రవి కుమార్ కోరారు.

తీన్మార్ మల్లన్నను అధిక మెజార్టీతో గెలిపించాలి



నవతెలంగాణ-పరకాల

ఈ నెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి అన్నారు. శనివారం పట్టణంలోని వివిధ వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ఇంటింటా ప్రచారం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలతో రాష్ట్రంలో అభివృద్ధి కుంటు పడిందన్నారు. కార్యక్రమంలో నాయకులు కొయ్యడ శ్రీనివాస్ సోద రామకష్ణ ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, చరణ్ పటేల్, కోలుగూరి రాజేశ్వరరావు, మచ్చ సుమన్, మడికొండ శీను, నల్లెల అనీలు, కౌన్సిలర్ మడికొండ సంపత్ పాల్గొన్నారు.

హన్మకొండ చౌరస్తా : తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయం అని ఆత్మకూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వీసం సురేందర్‌రెడ్డి అన్నారు. శనివారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్లో ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 66వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, మాజీ జడ్పిటిసి వింజమూరు వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పుల్ల రవీందర్, పెద్దమ్మ నరసింహా, రాములు, మాజీ దేవస్థాన చైర్మను జన్ను రవీందర్, కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్ల మధు, పుల్ల అనిల్, మట్టెడు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

దామెర : ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీర్మార్ మల్లన్నను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో బిల్లా రమణారెడ్డి, అనిల్‌రెడ్డి, దురిశెట్టి భిక్షపతి, రజనీకర్, మేరుగు రాజు, రవి, తదితరులు పాల్గొన్నారు.



రాకేష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

నవతెలంగాణ-పరకాల

ఈ నెల 27న జరిగే నల్గొండ, ఖమ్మం ,వరంగల్ పట్టబద్రుల నియోజకవర్గం అభ్యర్థిగా టిఆర్ఎస్ నుండి పోటీ చేసే అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక మహాదేవ కన్వెన్షన్ హాల్లో స్థానిక పరకాల నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా మాజీ మంత్రికొప్పుల ఈశ్వర్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ఆరు నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలు, నిరుద్యోగులు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని గోసపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాధ్యం కానీ హామీలతో ప్రజలను నమ్మి మోసం చేసి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి త్వరలోనే ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పాలనతోనే అన్ని వర్గాల ప్రజలు చెందారని అనేక సంక్షేమ పథకాలు నిరుపేదలకు లబ్ధి చేకూర్చిందని అన్నారు. కేసీఆర్ పాలనలో నిరుద్యోగులకు ఎన్నో ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటు రాష్ట్రంలో ఐటీ రంగాన్ని ఎంతో అభివద్ధి చేసిన ఘనత ఉందన్నారు. ఈ సమావేశంలో రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, నాయకులు బండి సారంగపాణి ,మధుసూదన్ రెడ్డి, జైపాల్ రెడ్డి, కౌన్సిలర్ దామెర మొగిలి ,నాగిరెడ్డి, చందు వీరేష్, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ, బీఆర్ఎస్ ఓటమిని అంగీకరించాయి

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ రియాజ్

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలు ఓటమిని అంగీకరించాయని, ఓటమి భయంతో రూపాయి కార ఒప్పందం కుదుర్చుకున్నాయని రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి రియాజ్ అన్నారు. శనివారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు పట్టభద్రుల ఆదరణను చూసి ఓర్వలేక బీఆర్ఎస్, బిజేపీలు ఫేక్ వీడియోస్, ఫేక్ సమాచారాన్ని సష్టించే అవకాశం ఉందని, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అప్ర మత్తంగా ఉండాలని సూచించారు. రాజ్యాంగం, మానవ హక్కులు, సామాజిక న్యాయం కోసం ప్రశ్నించే గొంతుక మల్లన్నను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కత్తి వెంకటస్వామి, జాతీయ కోఆర్డినేటర్, గార్ల అశోక్ అధికార ప్రతినిధి, మార్గ విజయకుమార్ ఎమ్మెల్సీ కోఆర్డినేటర్, రావుల శ్రీనివాస్‌రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి, బండ జనార్ధన్ జిల్లా నాయకులు, రంజిత్ జిల్లా అధికార ప్రతినిధి, రఫీ జిల్లా నాయకులు పాల్గొన్నారు.



విద్యార్థుల సమస్యలపై పోరాడుతా

స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి పూజారి సత్యనారాయణ

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

వరంగల్,ఖమ్మం,నల్గొండ పట్టపద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా పూజారి సత్యనారాయణ ఆదరించి అవకాశం ఇవ్వండి అన్నారు. శనివారం హనుమకొండ ప్రెస్‌క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి పూజారి సత్యనారాయణ మాట్లాడుతూ అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం నిరంతర పేదల సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో బలమైన వేదికగా ఏర్పడిన జాతీయ మానవ హక్కుల కమిటీ(ఎన్,హెచ్,ఆర్,సీ) సభ్యులు బలపరిచిన ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా విద్యాశాఖలో విశేష సేవలు అందించి రిటైర్డ్ ఎంఈఓగా సేవలు అందించానని తెలిపారు.కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య, గ్రేటర్ వరంగల్ అధ్యక్షురాలు బీ, లక్ష్మి, వేల్పుల కష్ణమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

- మండల విస్తరణాధికారి సౌమ్య

నవతెలంగాణ-ఆత్మకూరు

రైతులు నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూరు సెక్టార్ వ్యవసాయ విస్తరణ అధికారి సౌమ్య అన్నారు. శనివారం ఆత్మకూరు మండలంలోని ఆత్మ కూరు, తిరు మలగిరి, బ్రాహ్మణపల్లి గ్రామాల రైతులతో విత్తనాల కొను గోళ్లపై తీసు కోవాల్సిన జాగ్రత్తల అవ గాహన కార్య క్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ రైతులు విత్తనాల కొనుగోలు చేసే ముందు కచ్చితంగా బిల్లులు తీసుకోని పంటకాలం పూర్తయ్యే వరకూ ఆ బిల్లులను భద్రపరచుకోవాలని సూచించారు. విత్తన బస్తాలపై ఉన్న కనీస ధర కన్నా ఎక్కువ పెట్టి కొనరాదనీ, ఎక్కడైనా తక్కువ ధరకు వస్తున్నాయని తీసుకుంటే పంట దిగుబడి సమయంలో నకిలీవని తేలితే చాలా నష్టపోతారని అన్నారు. గ్రామాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా విత్తనాల అమ్మేవారినీ వ్యవసాయ శాఖ కార్యాలయంలో తెలియపరుస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం వానాకాలంలో లోతు దుక్కులు చేసుకోవాలని వ్యవసాయ శాఖలో అమలుపరిచే సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మేడా యాదగిరి ఆత్మకూరు, తిరుమలగిరి పాల్గొన్నారు.



ఫీజుల నియంత్రణ చట్టం కోసం ఐక్య ఉద్యమం

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

నవతెలంగాణ ఎన్జీవోస్ కాలనీ

ఫీజుల నియంత్రణ చట్టం కోసం ఐక్యంగా ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి పిలుపునిచ్చారు. శనివారం హనుమకొండ రాంనగర్ సుందరయ్యభవన్‌లో అన్ని జిల్లా కేంద్రాలలో శనివారం ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టం ఆవశ్యకత అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు స్టాలిన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఓయూ రీసెర్చ్ స్కాలర్ ఆర్ఎల్ మూర్తి మాట్లాడుతూ తెలంగాణలో ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నాయని అన్నారు. ప్రభుత్వ పాలకులు ప్రైవేట్ కార్పొరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక విద్యకే లక్షల రూపాయల్లో డొనేషన్ల రూపంలో వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రైవేటు విద్యాసంస్థలు ప్రతి సంవత్సరం 25 నుండి 30శాతం ఫీజులు పెంచుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 90, 91, 92 నిబంధనలో ఉల్లంఘించి యదేచ్చగా ఫీజుల వసూళ్లకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఫీజులను నియంత్రణ చట్టంకై దశలవారీగా విద్యార్థి సంఘాలు ప్రజా సంఘాలు ప్రజాస్వామిక వాదులు అన్ని వర్గాలను కలుపుకొని పోయి ఉద్యమ కార్యచరణ చేపడతామని తెలిపారు.ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యారంగం మొత్తం రాజకీయ నాయకుల గుప్పిట్లో బందీ అయినదని అన్నారు అందుకే ఫీజుల నియంత్రణ చట్టం చేయడం లేదని తెలిపారు విద్యార్థి సంఘాలు పోరాటం ద్వారానే ఈ చట్టాన్ని తీసుకు రాగలుగుతామని తెలిపారు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు, ఏబిఎస్ఎఫ్,ఎస్ఎస్‌యు,ఏఐడీఎస్ఓ, ఐద్వ మహిళా సంఘం, బిఎస్ఎఫ్ , గిరిజన సంఘం, ఏఐకేఎస్ సీఐ టుయు, జిల్లా బాధ్యులు ఏం చుక్కయ్య, బొట్ల చక్రపాణి ,వంకుడోత్ వీరన్న, ఓరుగంటి సాంబయ్య ,దీప ,జయశ్రీ, రమాదేవి ,మర్రి మహేష్, మంద నరేష్, బొట్ల మనోహర్, సత్యనారాయణ, శ్రావణ్, అనుష, పరిమళ, శివ, రాజిరెడ్డి ,ఎల్తూరి సాయికుమార్, మాసాని ప్రదీప్, అరుణ్ ,పవన్ ,పథ్విరాజ్, సాయి, కోబ్లర్ మంగీలాల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



చెత్త డంపింగ్‌లో జీపీ నిర్లక్ష్యం..







పేరుకుపోయిన నిల్వలు

మరమ్మతులో జీపీ ట్రాక్టర్

సంచులతో జీపీ సిబ్బంది చెత్త సేకరణ

ప్రభుత్వ పాఠశాల సమీపంలో

చెత్త పారబోస్తున్న సమీప కాలనీవాసులు

దుర్వాసనతో ప్రజల ఇబ్బందులు

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని మైలారం గ్రామ పంచాయతీ నిర్లక్ష్యంతో చెత్త పేరుకుపోయి చిత్తడిగా మారింది. జీపీ ట్రాక్టర్ మరమ్మతుకు రావడంతో చెత్త సేకరణ విషయంలో నిర్లక్ష్యం వహించడంతో చేసేదేమీ లేక జీపీ సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ సంచుల్లో చెత్తను సేకరించి ద్విచక్రవాహనాలపై తీసుకెళ్లి పారబోస్తున్న పరిస్థితి నెలకొంది. దీంతో గ్రామస్తులు చెత్త విషయంలో గ్రామ పంచాయతీ అవలంభిస్తున్న తీరుపై విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

గ్రామాల్లో ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించి డంపింగ్ యార్డులో తడి, పొడి చెత్తను వేరు చేసి నిలువ చేస్తూ, అందులో నుండి సేంద్రియ ఎరువులను తయారు చేసి రైతులకు అందించడానికి కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా జీపీలకు ట్రాక్టర్లను అందజేసింది. అయితే పంచాయతీ ట్రాక్టర్ మరమ్మతు వల్ల చెత్త సేకరణ చేపట్టకపోవడంతో చెత్త పేరుకుపోయి దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివరాల్లోకి వెళితే... మండలంలోని మైలారం గ్రామంలో గత రెండు రోజులుగా చెత్తను సేకరించే ట్రాక్టర్ మర మ్మత్తు ఉండడంతో చెత్త సేకరణ నిలిచిపోయింది. రెండు రోజుల క్రితం ట్రాక్టర్‌లో సేకరించిన చెత్తను డంపింగ్ చేయకపోవడంతో ఇటీవల కురిసిన వర్షాలకు చెత్త తడిసి దుర్వాసన వెదజల్లుతుంది. చెత్త సేకరణ లేకపోవడంతో గ్రామస్తులు ఇండ్లలో చెత్త పేరుకుపోయినట్లు గ్రామస్తులు తెలుపుతున్నారు. జిపి మల్టీపర్పస్ సిబ్బంది ప్రభుత్వ పాఠశాలలోని చెత్తను సంచులలో సేకరించి ద్విచక్ర వాహనాలపై తీసుకెళ్లి డంపింగ్ యార్డులో వేస్తున్నారు. పాఠశాలకు సమీపంలోనే కల్వర్టు పక్కన చెత్తను సమీప కాలనీవాసులు పారబోస్తుండడంతో, జిపి సిబ్బంది వ్యాధులు ప్రబలకుండా చెత్తను తగలబెట్టారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్రాక్టర్ మరమ్మతు చేయించి ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ లో వేసి వ్యాధులు ప్రబలకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇదే విషయమై పంచాయతీ కార్యదర్శి రాజేందర్‌ను వివరణ కోరగా ట్రాక్టర్‌కు శుక్రవారం జాకీ మరమ్మత్తు రావడంతో కారోబార్ ఇంటిముందు నిలిపివేశామని, మరమ్మతు చేయించి చెత్తను సేకరించి ప్రజల ఇబ్బందులు తొలగిస్తామని తెలిపారు.

జూన్ మొదటి వారం వరకు ధాన్యం కొనుగోలు

జిల్లాలో 70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

పరకాల డివిజన్‌లోనే 15శాతం పెండింగ్‌లో నిల్వలు

అధికారులు సెంటర్ల వద్ద పర్యవేక్షణ చేపట్టాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్

నవతెలంగాణ-శాయంపేట

ఇటీవల కురిసిన వర్షాలతో ధాన్యం తడిచి తేమ శాతం పెరిగిందని, రైతు పండించిన ప్రతి చివరి గింజను జూన్ మొదటి వారం వరకు కొనుగోలు చేస్తామని, రైతులు అధైర్యపడవద్దని హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మండలంలోని ప్రగతిసింగారం వసంతపూర్ గ్రామాలలో ఓడీసీఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె సందర్శించి పరిశీలించారు. అక్కడే ఉన్న స్థానిక రైతులతో మాట్లాడారు. 15రోజులుగా ధాన్యం కేంద్రానికి తీసుకురాగా వర్షాలతో తడిచిపోయిందని, తేమ పేరుతో కొనుగోలు చేయడం లేదని రైతు పెంట రజనీకాంత్ కలెక్టర్ దష్టికి తీసుకెళ్లారు. కాంటాలు పెట్టిన ధాన్యానికి టార్పాలిన్లు అందజేస్తున్నారని, కాంటాలు కానీ ధాన్యానికి టార్పాలిన్ కవర్లు ఇవ్వటం లేదని రైతులు తెలిపారు. గ్రామంలో ప్రభుత్వ స్థలం ఉందని గోదాం కట్టిస్తే చుట్టుపక్క రైతులకు అనుకూలంగా ఉంటుందని రైతులు కలెక్టర్‌కు విన్నవించారు. గోడౌన్ ఏర్పాటుకు కషి చేస్తానని తెలిపారు.జిల్లాలోని కేంద్రాలలో కొనుగోలు పూర్తయిన సెంటర్లోని టార్పాలిన్ కవర్లను ఇక్కడి రైతులకు అందజేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాలతో ధాన్యం తడిసి తేమ శాతం పెరిగిందని, పల్చగ ధాన్యం ఎండలో ఆరబెట్టేలా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే లారీలలో మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. లారీల, హమాలీల సమస్య ఉందా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు.



జిల్లావ్యాప్తంగా 70 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసాం

హనుమకొండ జిల్లా వ్యాప్తంగా 160కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 70వేల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేశామని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. పరకాల డివిజన్లోనే ఇంకా 15శాతం ధాన్యం కొనుగోలు పెండింగ్లో ఉందన్నారు. జూన్ మొదటి వారం వరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్నారు. ప్రతి సెంటర్ వద్ద ఇంచార్జ్ అధికారులు, సూపర్వైజర్, సీనియర్ అధికారులు పర్యవేక్షిస్తూ ధాన్యాన్ని వెంటవెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులు సమన్వయంతో పని చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం పత్తిపాక గ్రామంలోని మహిళా స్వశక్తి గ్రూపు మహిళా సభ్యులు కుడుతున్న స్కూల్ యూనిఫామ్‌లను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. స్కూలు ప్రారంభ గడువులోగా విద్యార్థులకు యూనిఫామ్ అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ఆమె వెంట డీసీఓ నాగేశ్వరరావు, సివిల్ సప్లై డిటి సత్యనారాయణ, నోడల్ ఆఫీసర్ విజయభాస్కర్‌రెడ్డి, డీఆర్డిఏ ఏపిడి సుధీర్ కుమార్, ఏవో గంగాజమున, తహసిల్దార్ సుభాషిని, ఎంపీడీవో ఫణిచంద్ర, ఎపిఎం శ్రీధర్ రెడ్డి, ఏఈఓ రజా పాల్గొన్నారు.

ప్రభుత్వ పాలన విభాగం అభివృద్ధికి పరిశోధకుల కృషి

విభాగం అధిపతి ప్రొఫెసర్ పెదమళ్ల శ్రీనివాసరావు

నవతెలంగాణ-హసన్‌పర్తి



ప్రభుత్వ పాలన విభాగం అభివృద్ధికి పరిశోధకుల కృషి అభినందనీయమని ప్రభుత్వ పాలన విభాగం అధిపతి ప్రొఫెసర్ పెదమళ్ల శ్రీనివాస్‌రావు అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయంలోని ప్రభుత్వ పాలన, మానవ వనరుల విభాగంలో పరిశోధక విద్యార్థులు భూక్య రమేష్, జీడి.కనకయ్య, న్యాతాని సుధీర్ కుమార్ ప్రభుత్వ పాలన విభాగం అభివద్ధిలో భాగంగా రూ.40 వేల విలువ చేసే ఏసీ యంత్రాన్ని విభాగానికి విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా విభాగాధిపతి ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాసరావు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా పరిశోధక విద్యార్థులు, పూర్వ విద్యార్థులు విభాగం అభివద్ధిని కాంక్షించి విభాగంలో సీసీ కెమెరాల ఏర్పాటు, డిజిటల్ లైబ్రరీ, ర్యాంపుల నిర్మాణం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం తమ వంతు సహాయంగా విరాళాలు ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా పూర్వ విద్యా ర్థులు, పరిశోధక విద్యార్థులు విభాగం అభివద్ధికై చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ఈ కార్య క్రమంలో విభాగం సీనియర్ ఆచార్యులు ప్రొఫెసర్ తోపుచర్ల యాదగిరిరావు, డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులు, డాక్టర్ చీకటి శ్రీనివాసు, డాక్టర్ బుర్రి ఉమాశంకర్, డాక్టర్ మోహన్ పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

గెస్ట్ ఫ్యాకల్టీ కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవ తెలంగాణ-హసన్ పర్తి

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని హసన్ పర్తి, వేలేరు, వంగర, బండారుపల్లి, కొడ కండ్ల, నెక్కొండ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, పాఠశాలల్లో ఖాళీగా ఉన్న వివిధ సబ్జెక్టులు బోధించేందుకు గెస్ట్ టీచర్స్, గెస్ట్ లెక్చరర్ పోస్టుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు హసన్‌పర్తి రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.ఇందుమతి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు ఐదోతరగతి నుంచి ఇంటర్ మీడియట్ వరకు ఆంగ్ల మాధ్యమంలో బోధించాల్సి ఉంటుందన్నారు. అర్హత, ఆసక్తి కలిగిన నిరుద్యోగ అభ్యర్థులు ఈ నెల 30వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. బోధన అనుభవం, మెరిట్ ఆధారంగా ఎంపికైన అభ్యర్థులు జూన్ 1వ తేదిన హసన్ పర్తి రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి, పాఠశాలలో జరిగే ఇంటర్వ్యూ డెమోకు హాజరుకావాల్సి ఉంటుందని తెలిపారు.



వేగవంతంగా పనులు పూర్తి చేయాలి

ఏపీడీ సుధీర్‌కుమార్

నవతెలంగాణ-శాయంపేట

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో వేగవంతంగా నాణ్యత ప్రమాణాలతో పనులను పూర్తి చేయాలని డీఆర్‌డీఏ ఏపీడీ సుధీర్ కుమార్ అన్నారు. మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలోని అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న పనులను శనివారం ఆయన సందర్శించి పరిశీలించారు. పాఠశాలలు ప్రారంభం అయ్యే గడువులోగా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నిరుపేద విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు వేసి పాఠశాలను సుందరీకరణగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపిఎం శ్రీధర్‌రెడ్డి, సిసి విజయ్ పాల్గొన్నారు.



జీలుగ విత్తనాలు పంపిణీకి సిద్ధం

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని ప్రగతిసింగారం గ్రామంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో, శాయంపేట పీఏసీఎస్ కార్యాలయంలో వానాకాలం 2024-25 సీజన్‌కు సబ్సిడీపై పంపిణీకి జీలుగ విత్తనాలు సిద్ధంగా ఉన్నట్లు ఏవో గంగాజమున తెలిపారు. శనివారం ప్రగతిసింగారం గ్రామంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో ఏవో మాట్లాడుతూ పచ్చిరొట్టె ఎరువుల కింద జీలగ విత్తనాలు సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని, కావాల్సిన రైతులు పట్టాదారు పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్‌లతో సంప్రదించాలని తెలిపారు. 30 కిలోల బస్తాకు 1,116చెల్లించాలని అన్నారు. పీఏసీఎస్‌లో 324 బస్తాలు, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో 200 బస్తాలు అందుబాటులో ఉన్నాయని, ఆసక్తి గల రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఓ గంగా జమున తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రజా పాల్గొన్నారు.



క్రీడాకారులకు టీ షర్ట్స్ పంపిణీ

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన మామిడి మారుతి తన కుమారుడు మహేష్ స్మారకార్థం శనివారం 20మంది వాలీబాల్ క్రీడాకారులకు టీ షర్ట్స్, షార్ట్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని అన్నారు. క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో క్రీడాకారులు పాల్గొన్నారు.

రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు

సీఐ క్రాంతి కుమార్



నవతెలంగాణ-ఆత్మకూరు

రైతులకు నకిలీ విత్తనాలను అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆత్మకూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ క్రాంతికుమార్ అన్నారు. శనివారం స్థానిక పోలీసుస్టేషన్‌లో విత్తన వ్యాపారులు, డీలర్లతో సమావేశం నిర్వహించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని వ్యాపారులను కోరారు. ఎవరైనా నకిలీ విత్త నాలను అమ్మితే చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మండలంలో నకిలీ విత్తనాల నియంత్రణకు ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు.

ప్రభుత్వ భూమి అన్యకాంతం కాకుండా చూడాలి



నవతెలంగాణ-పరకాల

ప ట్ట ణ ం లో ని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని బీజేపీ నాయకులు మార్త బిక్షపతి అన్నారు. శనివారం పట్టణంలోని హనుమకొండ రోడ్డు గల ఎంపీడీవో కార్యాలయం, నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రి ప్రక్కన ఇటీవల ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ స్థలమని బోర్డు ఏర్పాటు చేయడంతో స్థానిక బీజేపీ నాయకులు పరిశీలించారు. సుమారు 1500గజాల భూమి గత పాలకులు ఆక్రమించుకునే ఏర్పాటు చేయడంతో అధికారులు స్పందించి అక్రమానికి గురి కాకుండా తగిన చర్యలు తీసుకొని బోర్డు చేయడం అభినంద నీయమన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరు ప్రకాష్ రెడ్డికి, ఎంపీడీవో, తహసీల్దార్, ఆర్డీవోలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ స్థలంలో ప్రభుత్వ కార్యాల యాలు గాని ప్రజలకు ఉప యోగపడేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజ భద్రయ్య, నాయకులు మేఘనాథ్, నిరంజన్, రాజేందర్ పాల్గొన్నారు.

కాచం కృష్ణమూర్తి నగర్‌లో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-లింగాలఘనపురం

పటేల్ గూడెం సమీపంలో కాచం కృష్ణమూర్తినగర్ గుడిసెవాసులకు జనగామ జిల్లా సెక్రెటరీ మోకు కనకా రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు సింగారం రమేష్ ఆధ్వర్యంలో మను మెటర్నిటీ అండ్ జనరల్ హాస్పిటల్ జనగామ వారిచే శనివారం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. సుమారుగా 200 మంది ఉచిత శిబిరంలో బీపీ, షుగర్, వెయిట్ తదితర టెస్టులు ఉచితంగా చేసి కావలసిన మందులు అందజేశారు. జిల్లా సెక్రటరీ మోకు కనకా రెడ్డి మాట్లాడుతూ డాక్టర్. ఎస్.వంశీ, డాక్టర్. ఎం.మనిశ్వినికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో వీరు మరిన్ని కార్యక్రమాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు సింగారం రమేష్, కాచం కృష్ణమూర్తి నగర్ నాయకులు నీళ్ల రమేష్, కడారి శీను, గుగ్గిల సుధాకర్, నల్ల కుమార్, పలమాకుల రవి, కోరికొప్పుల యాకన్న పాల్గొన్నారు.

విత్తనాల కొనుగోలుపై జాగ్రత్తలు తీసుకోవాలి : ఏవో



నవతెలంగాణ-లింగాలఘనపురం

గ్రామాల్లో రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని నేలపోగులలో జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ విత్తనాల కొనుగోలు చేసేటప్పుడు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతిరోజు ఏఈవోలు అందరూ వారి గ్రామాలలో మీటింగ్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, ఏఈవోలు శ్రీనివాస్, స్పందన, కిష్టగూడెంలో ఏఈవో అపూర్వ, సిరిపురంలో సౌజన్య పాల్గొన్నారు.

బీసీ వసతి గృహాల్లో అడ్మిషన్లు ప్రారంభం

- వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి.రవీందర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ జిల్లా పరిధిలో ఉన్న 10 వెనుకబడిన తరగతుల పాఠశాల వసతి గృహాల్లో, 6 కళాశాల వసతి గృహాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్లు ప్రారంభమైనట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి.రవీందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాల, పాఠశాల వసతి గృహాల్లో ప్రవేశం కొరకు దరఖాస్తులను వెబ్‌సైట్‌లో డౌన్లోడ్ చేసుకుని కులం, ఆదాయం, ఆధార్ కార్డు, ప్రీవియస్ ఇయర్ మార్క్స్ మెమో, బోనఫైడ్ సర్టిఫికెట్లతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. స్టేషన్‌ఘన్పూర్‌లోని బీసీ బాలుర వసతి గృహం (ఏ)లో 51, (బి) వసతి గృహంలో 79, పాలకుర్తి వసతి గృహంలో 60, దేవరుప్పుల వసతిగృహంలో 75, జాఫర్గడ్ వసతి గృహంలో 52, కొడకండ్ల వసతి గృహంలో 50, నర్మెట వసతి గృహంలో 65, చిన్నమడూరు వసతి గృహంలో 84, బీసీ బాలికల వసతి గృహం జనగామలో 70, స్టేషన్‌ఘన్పూర్ బాలికల వసతి గృహంలో 64 ఖాళీలు ఉన్నాయని తెలిపారు. కళాశాల వసతి గృహాల్లో బాలుర వసతిగృహం జనగామలో 73, బీసీ బాలుర కళాశాల వసతి గృహం జనగామ-2లో 49, బాలుర వసతిగృహం స్టేషన్‌ఘన్పూర్‌లో 76 ఖాళీలు ఉన్నాయని, ఇక బాలికల కళాశాల వసతి గృహం జనగామలో 41, జనగామ-2 వసతి గృహంలో 36, బాలికల వసతి గృహం స్టేషన్‌ఘన్పూర్‌లో 81 ఖాళీలు ఉన్నాయని,మరిన్ని వివరాలకు ఆయా వసతి గృహాల సంక్షేమ అధికారిని సంప్రదించాలని ఆయన సూచించారు.



బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని రామవరం గ్రామానికి చెందిన సోషల్ మీడియా కోఆర్డినేటర్ మందుల మధుకర్ తండ్రి మందుల నరసయ్య అనారోగ్యానికి గురై మృతి చెందగా శనివారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండలాధ్యక్షుడు సురేష్ నాయక్ మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేయడంతో పాటు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రామవరం గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులను వేధిస్తే కఠిన చర్యలు తీసుకోవాలి

- తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ అధ్యక్షులు ప్రసాద్



నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్రంలో పారిశుద్ధ్య కార్మికులను వేధించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ మేనేజర్ మంగళపల్లి ప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో జరిగిన మున్సిపల్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన దాస్థిగా పాల్గొని మాట్లాడారు. ఇటీవల హైదరాబాదులోని బొమ్మల రామారావు ఏరియాలో పారిశుద్ధ కార్మికురాలపై లైంగిక వేధింపులు చేసిన సానిటరీ ఇన్స్పెక్టర్ కిషన్‌ను, దానిని సోషల్ మీడియాలో ప్రచారం చేసిన ప్రణయ్‌ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.మున్సిపల్ సిబ్బందిపై అధికారులు అనేక రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారని, హేళనతో అవమానాలకు భరిస్తున్నారని అన్నారు. తోటి ఉద్యోగులపై అధికారులు అనుచిత వ్యాఖ్యలు అవమానకరమైన మాటలు మానుకోవాలని ఇకపై అలాంటి మాటలను అవమానాలను సహించబోమని ప్రసాద్ హెచ్చరించారు. పారిశుద్ధ కార్మికులపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ, అవమానకరంగా మాట్లాడిన అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టారీత్యా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే మున్సిపల్ సిబ్బంది ఆందోళన బాట పట్టక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు వేల్పుల మహేందర్, కోశాధికారి అర్వపల్లి వెంకన్న, యూనియన్ జిల్లా నాయకులు మంగళపల్లి బిక్షపతి, రామస్వామి, సోమయ్య, నవీను, లింగయ్య, ప్రభాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాకేష్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలి

- అమ్మాపురం బీఆర్ఎస్ అధ్యక్షులు ముద్దం వీరారెడ్డి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించాలని అమ్మాపురం బీఆర్ఎస్ అధ్యక్షుడు ముద్దం వీరారెడ్డి కోరారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారం మండలంలోని అమ్మాపురం గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు పట్టభద్రుల ఇంటికెళ్ళి ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా ముద్దం వీరారెడ్డి మాట్లాడుతూ పట్టభద్రులు, నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుక రాకేష్ రెడ్డిని శాసన మండలికి పంపించాలన్నారు. కాంగ్రెస్ మాయమాటలు నమ్మి పట్టభద్రులు మోస పోవద్దని సూచించారు. ఈనెల 27న జరిగే పట్టభద్రుల ఉప ఎన్నికల్లో ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు గుంటుక వెంకటేష్, నాయకులు యాసారపు వెంకటేశ్వర్లు, మార్క శ్రీనివాస్ గౌడ్, బొమ్మెర బాషా, జనగాం యాకయ్య, ఏనుగంటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నను గెలిపించుకుందాం

- టీపీసీసీ సభ్యులు గుగులోతు దసురు నాయక్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కాట్రపల్లి గ్రామంలోని కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు జల్లే యాకాంబరం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల ప్రచార కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని గ్రాడ్యుయేషన్ చేసిన ఉన్నత విద్యావంతులను యువతీ యువకులను ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు గూగులోతు దసురు నాయక్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్యాయాలు, అవినీతి అక్రమాలు, దోపిడీలను ప్రశ్నిస్తూ ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకై పనిచేస్తున్న తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, ఎమ్మెల్సీగా గెలిపించాలని ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పాల్వాయి లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు సిరికొండ మల్లయ్య, గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు పుట్ట ప్రభాకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.



పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

- అధికారులందరూ సమన్వయంతో పని చేయాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్





నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఈ నెల 27న నిర్వహించే వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల శాసన మండలి ఉప ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా, అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శనివారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశం మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్‌తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పట్టభద్రుల ఉప ఎన్నికల పోలింగ్ నిర్వహణపై నోడల్ అధికారులు, పీఓలు, ఏపీవోలు, ఓపీఓలు, రూట్ అధికారులు, సెక్టార్ అధికారులకు రెండో విడత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో (52) మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు తెలిపారు. పట్టభద్రుల ఉప ఎన్నికల్లో 34 మంది పీఓలు, 34 మంది ఏపీఓలు, 74 మంది ఓపీఓలు, 32 మంది మైక్రో అబ్జర్వర్‌లకు విధులు కేటాయించామన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు సమన్వయంతో పనిచేయాలని, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాలెట్ జారీ, తదుపరి కౌంటర్ ఫైల్ పై ఓటరు సంతకం తీసుకోవాలన్నారు. ఓటర్లు ఓటు హక్కు వినియోగంలో పోలింగ్ సిబ్బంది ఇచ్చిన వాయిలెట్ కలర్ స్కెచ్ పెన్‌తో పోటీలో ఉన్న అభ్యర్థులకు ఎదురుగా క్రమ సంఖ్యలు వేయాలని తెలిపారు. ఓటరు ఓటు వేసే వ్యక్తి పేరు ప్రక్కన 1 నుంచి నంబర్లు వేయాలని, నంబర్లు వేయకపోతే ఓటు చెల్లుబాటు కాదని తెలిపారు. పీఓ ఇచ్చిన వాయిలెట్ పెన్ కాకుండా ఇతర రంగుల పెన్నులు వాడితే బ్యాలెట్ చెల్లుబాటు కాదని ఆయన స్పష్టం చేశారు. ప్రతి బ్యాలెట్ పేపర్ పై పోలింగ్ అధికారి సంతకం చేయాలని తెలిపారు. ఈ నెల 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుందని, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో పోలింగ్ బాక్స్‌లను ఓపెన్ చేసి చూపాలని తెలిపారు. పోలింగ్ బాక్సులకి పకడ్బందీగా సీల్ వేయాలన్నారు. వెబ్ కాస్టింగ్ ద్వారా ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పర్యవేక్షిస్తామని వివరించారు. టెండర్, ఛాలెంజ్ ఓట్లు వేస్తే ప్రత్యేక ఎన్వలప్‌లో పీఓ భద్రపరచాలని, ఆ ఓట్ల వివరాలను పీఓ డైరీలో నమోదు చేయాలన్నారు. ఫార్మ్-16, పేపర్ సీల్ అకౌంట్‌లను అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. ఓటరుకు ఎడమ చేతి మధ్య వేలుకు ఇండిబుల్ ఇంకు పెట్టాలన్నారు. పట్టభద్రుల ఉప ఎన్నికలో ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, మంచినీరు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని తెలిపారు. సమీకృత కలెక్టర్ కార్యాలయంలోనే పోలింగ్ మెటీరియల్ పంపిణీ (డిస్ట్రిబ్యూషన్), రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెల 26న మెటీరియల్ ఇవ్వడం జరుగుతుందని, అదే రోజు పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలన్నారు. వయోవృద్ధులు, దివ్యాంగుల సహాయార్థం పోలింగ్ కేంద్రాల్లో వీల్‌చైర్లు, తాగునీరు, తదితర మౌలిక సదుపాయాలను అందుబాటులో ఉంచాలని ఆయన పేర్కొన్నారు.

అంతకుముందు పోలింగ్ నిర్వహణ, బ్యాలెట్ బాక్సుల సీలింగ్ విధానంపై ఎన్నికల అధికారులందరికీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు కొమురయ్య, వెంకన్న, నోడల్ అధికారులు, సెక్టార్ అధికారులు, రూట్ అధికారులు, పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు, ఎన్నికల విభాగం సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 23,419 మంది ఓటర్లు, 27 పోలింగ్ స్టేషన్లు

జనగామ : ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు జిల్లాలో సర్వం సిద్ధమయ్యాయి. అందుకు సంబంధించిన ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశాల మేరకు అధికారులు పూర్తి చేశారు. పోలింగ్ స్టేషన్లో ఏర్పాటు సిబ్బంది కేటాయింపు, వారికి శిక్షణ తదితర అంశాలను పూర్తి చేశారు. జిల్లాలోని జనగామ, స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గాలలో 23,419మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారు. ఇందులో 14,915 పురుషులు, 8,053 మంది స్త్రీలు, 1 థర్డ్ జెండర్ గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారు. జిల్లాలో డివిజన్ల వారీగా చూసినప్పుడు జనగామ డివిజన్లో 14, 806 మంది ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 9,341 మంది, స్త్రీలు 5, 544, థర్డ్ జెండర్ 01 గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారు. స్టేషన్‌ఘన్పూర్ రెవెన్యూ డివిజన్ పరిధిలో మొత్తం 8,503 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 5,574, స్త్రీలు 2,959 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు సోమవారం తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

తీన్మార్ మల్లన్నకు సీపీఎం మద్దతు

- మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి
- సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి







నవతెలంగాణ-జనగామ

వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు సీపీఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఆయనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పట్టభద్రులనుకోరారు.

శనివారం సీపీఎం జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఈ అహల్య అధ్యక్షతన జిల్లా పార్టీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఉద్యోగ నియామకాలు లేక, నోటిఫికేషన్‌లు వేయకుండా నిరుద్యోగుల జీవితాలతో ఆటలు అడుకుందని విమర్శించారు. నిరుద్యోగ భృతి చెల్లిస్తామని కాలయాపన చేసి పబ్బం గడుపుకున్న గత ప్రభుత్వాన్ని అధికారం నుండి దించేసిన ఘనత, చరిత్ర పట్టభద్రులదే అని ఆయన అన్నారు.ప్రశ్నించిన వారి గొంతు నొక్కే ప్రయత్నం బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నిరుద్యోగులకు న్యాయం జరగాలని వారు అన్నారు. నిరుద్యోగుల పక్షాన తమ గళాన్ని తీన్మార్ మల్లన్న వినిపించాలన్నారు. మాయ, మాటలతో మరోసారి మోసం చేయడానికి వస్తున్న బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించి, బ్యాలెట్‌లోని సీరియల్ నెంబర్ 2లో మొదటి ప్రాధాన్యత ఓట్లను కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులకు ఆయన విజ్ఞప్తి చేశారు. భారతదేశ అభివృద్ధి కోసం, దేశ భవిష్యత్తు కోసం ఇండియా కూటమి ఏర్పడిందని, ఈ కూటమిలో భాగస్వామ్యం అయిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ ప్రాంత పట్టభద్రులను, సీపీఎం పార్టీలో ఉన్న పట్టభద్రులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, సాంబరాజు యాదగిరి, సింగారపు రమేష్, రాపర్తి సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, జోగు ప్రకాష్, సుంచు విజేందర్, పోతుక నూరి ఉపేందర్, బోడ నరేందర్, భూక్య చందు నాయక్, ఎండి అజారుద్దీన్, బి.వెంకటేష్, పొదల నాగరాజు, ఎండి షబానా, మునిగల రమేష్, యాకయ్య, సిహెచ్.సోమన్న తదితరులు పాల్గొన్నారు.

కొడకండ్ల : పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని పార్టీ మండలాధ్యక్షుడు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల పట్టభద్రులను ఇంటింటా ఓటు అడిగారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : మండలంలోని గోపాల్ నగర్ గ్రామంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా మన తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్, సీపీఎం నాయకులు పట్టభద్రుల ఇంటికెళ్లి ప్రచారం చేశారు. బచ్చన్నపేట మండల వ్యాప్తంగా తీన్మార్ మల్లన్న గెలుపు కోసం విస్తృత ప్రచారం చేస్తున్న ప్రతి ఒక్క నాయకునికి పేరు పేరున తీన్మార్ మల్లన్న టీం మెంబర్ తుప్పతి శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు.



పట్టభద్రులు తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

- మోసకారి బీజేపీ, బీఆర్ఎస్‌లను నమ్మొద్దు
- బీఆర్ఎస్ కాళేశ్వరంలో కొట్టుకుపోవడం ఖాయం : ఎమ్మెల్యే శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

బీజేపీ యువతను మోసం చేసిందని, బీఆర్ఎస్ అధికారాన్ని అడ్డుపెట్టుకొని వేలకోట్ల అవినీతికి పాల్పడిందని, సాక్షాత్తు కేసీఆర్ కూతురే సారాయి కుంభకోణంలో ఇరుక్కుని, వందల కోట్ల అవినీతికి పాల్పడి, తీహార్ జైల్లో ఊచలు లెక్కబెడుతున్నదని, తెలంగాణ పట్ల వివక్ష కనపరిచి, అభివృద్ధికి సహకరించని బిజెపికి, తెలంగాణ వనరులను దోచుకున్న బీఆర్ఎస్ పార్టీకి విజ్ఞులైన పట్టభద్రులు మళ్ళీ ఓటేసి తప్పు చేయొద్దని, సీపీఐ, సీపీఎం, టీజేఎస్ మద్దతుతో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్నకు పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం నియోజక వర్గ కేంద్రంలో తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల పట్టభద్రులు బీజేపీ, బీఆర్ఎస్ చేసే తప్పుడు ప్రకటనలకు, ప్రచారానికి మోసపోవద్దని, పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం గళమెత్తే కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. కేంద్రంలోని పదేండ్ల మోడీ ప్రభుత్వం యువతకు చేసిందేమీ లేదని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకపోగా, కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఒక్క ఉద్యోగం భర్తీ చేయలేదని అన్నారు. 2014లో బీజేపీ మేనిఫెస్టోలో నాటి ప్రధాని అభ్యర్థిగా మోడీ బీజేపీ అధికారంలోకి వస్తే, ఏడాదికి 2కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి యువతను ద్రోహం, దగా చేసిందని మండి పడ్డారు. విభజన చట్టంలో పొందుపర్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ మంత్రిగా ఈ ప్రాంత బిడ్డగా కిషన్ రెడ్డి ఏం చేశాడో చెప్పాలన్నారు. ఆరుమాసాలు కానీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించే ముందు, పదేండ్ల పాలనలో విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను ఒక్కటైనా నెరవేర్చే ప్రయత్నం చేశారాని ప్రశ్నిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించే నైతిక హక్కు బీజేపికి లేదన్నారు. కేసీఆర్ కూతురు కవితకు బెయిల్ తెప్పించుకోవాలని గత ప్రభుత్వం చేసిన అవినీతి అక్రమాలపైన విచారణ జరిపొద్దని విషయంలోనే ఇరు పార్టీలు లోపాయికారి ఒప్పందంతో ఉన్నట్లు అర్థమవుతుందని అన్నారు. ఇక బీఆర్ఎస్ పార్టీకి వేసే ఓటు దేనికి పనికిరాదని, గెలిచే పరిస్థితి లేదని గెలిచిన ఒరిగేదేమీ లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాత బీఆర్ఎస్ ఉంటుందో, ఉండదో ప్రశ్నార్థకంగా ఉందన్నారు. కాళేశ్వరంలో అంతర్భాగమైన మేడిగడ్డ పెద్దబుంగ ఏర్పడిందని, ఓ వైపు పిల్లర్లు కుంగిపోగా, మరోవైపు బుంగలు పడుతున్నదని, అవినీతి అక్రమాలతో కాళేశ్వరం ప్రాజెక్టు రాష్ట్ర రైతాంగానికి ఉపయోగం లేకుండా పోయిందన్నారు. దీనికి కారణం బీఆర్ఎస్ కాదా... విచారణ జరపాలన్నారు. లక్ష కోట్ల అవినీతి జరిగిందన్న బిజెపి విచారణ జరపడంలో ఎందుకు ఆలస్యం ప్రదర్శిస్తున్నదని అన్నారు. బీఆర్ఎస్ కాళేశ్వరం పేరిట రాజకీయాలు చేసిందని, ఆ ప్రాజెక్టే, ఆపార్టీని ముంచబోతున్నదని, నేనే ఇంజనీర్, కుర్చీ వేసుకుని కట్టిస్తానన్న వ్యక్తి, బీఆర్ఎస్ కాళేశ్వరంలో కొట్టుకొని పోవడం ఖాయమని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, ఇనుగాల వెంకటేశ్వర రెడ్డి, బూర్ల శంకర్, మండలాధ్యక్షులు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, నాయకులు గట్టు రమేష్, సింగపురం వెంకటయ్య, తోట సత్యం, గట్టయ్య, కిషన్ రాజ్, సంపత్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలి

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని పోచన్నపేట గ్రామంలో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని గ్రామంలో ఉన్నటువంటి గ్రాడ్యుయేట్స్ ఓటర్స్‌ను కలసి బీజేపీ జిల్లా నాయకులు సతీష్ రెడ్డి అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులు గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మోసపోయారని, ఇప్పుడు కూడా అలాగే మోసపోకూడదని సరైన నాయకుడిని ఎన్నుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకుల జూకంటి గణేష్, రాజశేఖర్, సాంబయ్య, మల్లేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను జయప్రదం చేయండి : సీపీఎం





నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఈనెల 31, జూన్ 1న జరిగే సీపీఎం రాజకీయ శిక్షణ జిల్లా తరగతులను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని రంగరాయి గూడెం గ్రామంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను స్టేషన్‌ఘనపూర్ నియోజక వర్గ కేంద్రంలో జరుగుతాయని, అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. దేశంలో కార్మిక, కర్షక వర్గాలకు న్యాయం జరగాలంటే కమ్యూనిస్టులు బలపడాల్సిన అవసరం ఉందన్నారు. సమరశీల పోరాటాలకు ఊతమిచ్చే విధంగా భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక ఉంటుందన్నారు.

సీపీఎం ఎర్రజెండా ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని, అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలబడిన ఏకైక పార్టీ ఎర్రజెండా సీపీఎం అన్నారు. కార్యకర్తల చైతన్యం కలిగించే అవకాశం ఈతరగతుల్లో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మంద ఇలిషన్, సహాయ కార్యదర్శి మునిగె నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

జఫర్గఢ్ : స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గకేంద్రంలో ఏర్పాటు చేస్తున్న జనగామ జిల్లా స్థాయి శాఖ కార్యదర్శి పట్టణ కమిటీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతులు నిర్వ హించబడుతాయని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు పేర్కొ న్నారు. శనివారం మండల కేంద్రంలో సీపీఎం మండల నాయకుల సమావేశం మండల కార్యదర్శి రాపర్తి సోమయ్య అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ మే 31న, జూన్1న స్టేషన్‌ఘన్పూర్ మండల కేంద్రంలో రాజకీయ శిక్షణతరగతులు నిర్వహించబడుతాయన్నారు. శిక్షణ తరగతుల్లో ప్రస్తుతం దేశంలో జరుగుతున్న రాజకీయ, సామాజిక, ఆర్థిక పరిస్థితులు చర్చించడం జరుగుతుందన్నారు. శాస్త్రీయ ఆలోచనను ప్రజా సంఘాలు పార్టీ నిర్మాణం శాఖల పని పద్ధతులు బోధించబడతాయని, ప్రతి కార్యకర్త సొంత పనికి ఇచ్చిన ప్రాధాన్యతను పార్టీకి ఇచ్చి రెండు రోజులు జరిగే శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కాట సుధాకర్, వడ్లకొండ సుధాకర్, నక్క యాకయ్య, నల్ల తీగల శ్రీని వాస్, ఎండి షబానా, గుండెబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం



నవతెలంగాణ-జనగామ

ప్రైవేటు పాఠశాలలో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫీజు నియంత్రణ చట్టం ఆవశ్యకత అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ఎస్ఎఫ్ఐ జిల్లాఉపాధ్యక్షురాలు దాసగాని సుమ అధ్యక్షతవహించగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 11 వేల ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయని, ఫీజు నియంత్రణ చట్టం అమలు పరచడంలో గత ప్రభుత్వం విఫలం అయ్యారని విమర్శించారు. మంత్రుల సబ్ కమిటీ వేసి నిర్ణయం తీసుకుని అమలులో ప్రభుత్వం విఫలమైందన్నారు. రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 19(1) ప్రకారం విద్య ఉచితంగా అందించాలన్నారు. కానీ ప్రైవేటు విద్యా సంస్థల నిర్వహణ, ఉపాధ్యాయుల జీతాలు తదితర అంశాలకు సంబంధించి వారి అకౌంట్లను సమగ్రంగా పరిశీలించవలసిందన్నారు. సరైన కారణాలు ఉంటేనే 15 శాతం మించకుండా పెంచుకునేలాచట్టం చేయవలసి ఉంటుందని చెప్పారు.ఫీజులను ప్రతి సంవత్సరం తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం, విద్యావేత్తలు, జిల్లా కలక్టర్, జిల్లా కమిటీ సభ్యుల మధ్య లిడిస్ట్రిక్ట్ ఫీ రెగ్యులేశన్ కమిటీ నియమించాలన్నారు. ప్రస్తుతం పాఠశాలలు దుకాణాలుగా మారుతున్నాయని అన్నారు. దుకాణాల్లో అమ్మిన విధంగా టై,బెల్ట్, పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే జిల్లా విద్యా శాఖ అధికారులు ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేసి దోపిడీని ఆరికట్టాలన్నారు. ఒకే పేరుతో రాష్ట్రంలో అంతటా తప్పుడు ప్రకటనలు ఇస్తు తల్లిదండ్రులను మోసం చేస్తూ ఇంటర్నేషనల్, సిబిఎస్‌సి, ఐసిఎస్ఈ లాంటి తోక పేర్లు పెట్టి ఫీజులు దోచుకుంటున్న విద్యాసంస్థలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి పాఠశాలలో పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత విద్య అమలు చేయాలని, ఫీ లిస్ట్ నోటీస్ బోర్డ్‌లో ఏర్పాటు చేయాలని కోరారు.అదే విధంగా ప్రతి పాఠశాలలో ఫైర్ సేఫ్టీ శానిటైజేశన్ తప్పకుండా ఉండాలని అన్నారు. లేని యెడల ఆందోళన చేస్తాం అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ యూనస్, టీజీవిపి నాయకులు అజయ్, ఎస్ఎఫ్ఐ నాయకులు విప్లవ్, శ్రీకాంత్, పేరెంట్ బోట్ల శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలి : జిల్లా కలెక్టర్



నవతెలంగాణ-మహబూబాబాద్

పార్లమెంట్ ఎన్నికల ఓట్లు కౌంటింగ్‌లో పాల్గొనే సిబ్బంది భారత ఎన్నికల కమిషన్ ఆదేశాలు పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్‌కి సంబంధించి కౌంటింగ్ అసిస్టెంట్, సూపర్వైజర్లకి మాస్టర్ ట్రైనర్స్‌తో శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు లోకల్ బాడీస్ లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియ అంతయు భారత ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు ఎలక్షన్ కమిషన్ గైడ్లైన్స్ అనుసరించి కౌంటింగ్ ప్రశాంతంగా జరుగుటకు కృషి చేయాలని అన్నారు. ఈ కౌంటింగ్ విధివిధానాలను మాస్టర్ ట్రైనర్స్ రాము, ప్రవీణ్‌లు సంబంధిత సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో శాఖల నోడల్ అధికారులు, కౌంటింగ్ అసిస్టెంట్లు కౌంటింగ్ సూపర్వైజర్లు, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

భూదాన్ భూములను కాపాడండి

- తహసీల్దార్‌కు గ్రామస్తులు వినతి



నవతెలంగాణ-చిన్న గూడూరు

మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూర్ గ్రామంలో ఉన్న భూదాన్ భూములను ప్రభుత్వం పరిరక్షించాలని శనివారం చిన్నగూడూర్ గ్రామస్తులు స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. చిన్నగూడూర్ గ్రామంలోని 170 సర్వే నెంబర్‌లో గల సుమారు నాలుగు ఎకరాల పది గుంటల భూదాన్ భూమి పేదల కోసం భూదాన్ వారికి విరాళం ఇవ్వగా ప్రస్తుతం కొందరు దాన్ని ఆక్రమించి కోర్టుకు సైతం తప్పుడు కాగితాలు సమర్పించి పట్టా చేసుకోవాలని చూస్తున్నారని ఆరోపిస్తూ స్థానిక తహసీల్దార్ మహబూబ్ ఆలీకి వినతిపత్రం అందజేశారు. చిన్నగూడూర్ గ్రామంలో వున్నా భూధన్ భూములను వెలికి తీసి పేదలకు పంచాలి అని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, జాగటి సూరయ్య, రాజేశ్వర్ రెడ్డి, వీరస్వామి, నరసయ్య, రణదీప్ పాల్గొన్నారు.

విత్తన రాయితీ ఇక లేనట్లే..!

- పచ్చి రొట్ట విత్తనాలే దిక్కు
- విత్తన రాయితీలను ఎత్తివేసిన బీఆర్ఎస్, బీజేపీ
- కొరవడిన పప్పు దినుసుల ప్రోత్సాహం - పెరిగిన ధరలు
- సాగుకు రైతులు సన్నద్ధం - ప్రణాళిక రూపొందించిన అధికారులు

నవతెలంగాణ-మహబూబాబాద్

కోటి ఆశలతో కొంగొత్త ఆకాంక్షలతో అన్నదాతలు ఏరువాకకు సిద్ధం అవుతున్నారు.రాబోయే వర్షాకాలంలో పంటలు బాగాపండాలని తమఅదృష్టం పండించుకోవడానికి రైతులు సమాయత్తమవుతున్నారు. మండువేసవి మే నెలలో వర్షాలు బలంగా కురవడంతో రైతులు విత్తనాలు వేసేపనులు ప్రారంభించారు. ప్రధానంగా రైతులు పెసర, కంది, నువ్వులు, పత్తి సాగుకు దిక్కులు సిద్ధం చేసుకుంటున్నారు. ఏడాది ఇప్పటివరకు రైతులకు రాయితీ విత్తనాలు జిల్లాకు చేరలేదు. ఈసారి రాయితీ విత్తనాలు లేనట్టే అని వ్యవసాయ అధికారులు అంటున్నారు. ప్రభుత్వం కేవలం రైతులకు పచ్చి రొట్టె విత్తనాలతోనే సరిపెట్టాలని చూస్తుంది. పత్తి విత్తనాలు విక్రయ కేంద్రాలు అందుబాటులో లేకపోవడంతో రైతులు గుంటూరు, బెల్లంపల్లి మంచిర్యాల జిల్లాలకు పరుగులు పెడుతున్నారు. స్థానిక వ్యాపారులు ముందస్తుగా పత్తి విత్తనాలు జరపకుండా కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు బ్లాకులో విక్రయించడానికి వ్యూహరచనతో ఉన్నట్టుగా తెలుస్తుంది. జిల్లాలో ఈ వర్షాకాలంలో 84 వేల 70 ఎకరాల్లో పత్తి సాగుకు అధికారులు అంచనా వేశారు. అందుకుగాను 1040.88 క్వింటాల విత్తనాలు అవసరం ఉండగా ఇప్పటివరకు కేవలం ఒక వంద క్వింటాలు మాత్రమే జిల్లాకు చేరాయి. అవి కూడా కొద్దిమంది హోల్‌సేల్ డీలర్ల గోదాములకే చేరాయి. రిటైల్ డీలర్లకు ఇవ్వలేదు. విక్రయాలు ప్రారంభించలేదు. ఇకపోతే ఈ ఏడాది రైతులకు రాయితీపై మొక్కజొన్న, కందులు, పెసలు, నువ్వులు, వరి విత్తనాలు వచ్చే అవకాశం లేదని వ్యవసాయ అధికారులు తెలిపారు. ప్రస్తుతం రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు అయినా జీలుగా, జనుము, పల్లి, పెసర విత్తనాలు మాత్రమే 60 శాతం రాయితీపై మండల కేంద్రాల్లో సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.

విత్తన రాయితీ ఎత్తివేసిన బీఆర్ఎస్, బీజేపీ...

దేశంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతాంగానికి విత్తన రాయితీని ఎత్తివేశారు. ప్రధానంగా రాష్ట్రంలో 2014 కంటే ముందు రైతులకు పచ్చి రొట్ట విత్తనాలు ఉచితంగా, పెసర, కంది, మినుములు, బొబ్బర్లు, వేరుశనగ విత్తనాలు 50 శాతం రాయితీపై అందించేవారు. ప్రజలకు ప్రధానంగా పేదలకు ప్రోటీన్ సరఫరా చేసే పప్పు దినుసుల దిగుబడి పెంచేందుకు పప్పు దినుసుల రేట్లు అదుపులో ఉంచేందుకుగాను ప్రభుత్వం పప్పుదినుసుల పంటల సాగు పెంచే ప్రోత్సాహంగా 50 శాతం రాయితీపై అందించేవారు. విత్తన రాయితీ లేకపోవడంతో రైతులు పప్పు దినుసుల పంటలకు సాంప్రదాయక పంట వదిలేసి వాణిజ్య పంటలైన పత్తి, మిర్చి పంటల సాగు వైపు మొగ్గు చూపుతున్నారు. పప్పు దినుసులపై రాయితీలు లేకపోవడంతో రైతాంగానికి ప్రోత్సాహం లేకపోవడంతో రైతులు పప్పు దినుసుల సాగు వదిలేశారు. గత దశాబ్దం కితం 30 నుంచి 50 రూపాయలు కిలో ఉన్న పెసరపప్పు, కందిపప్పు 150 నుంచి 200 రూపాయలకు పెరిగింది. అలాగే వేరుశనగ రాయితీ లేకపోవడంతో సాగు తగ్గిపోయి వంట నూనెల ధరలు 30 రూపాయల నుంచి 160 రూపాయలకు పెరిగిపోయాయి. రైతాంగానికి విత్తనాలకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇవ్వకపోవడంతో నిత్యావసరాల ధరలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో గతంలో ఇచ్చేకూరగాయల రాయితీ విత్తనాలు కూడా ఈఏడాది లేనట్టే అని అధికారులు ప్రకటించారు. కూరగాయల సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం కోరబడడంతో రైతులు వాణిజ్య పంటలు సాగు చేస్తూ కూరగాయల సాగును విస్మరించారు. ఫలితంగా సమాజంలో కూరగాయల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. గతంలో 10 నుంచి 20 రూపాయలున్న కిలో కూరగాయల వరకు ఈ రోజు 50 రూపాయల నుంచి వంద రూపాయలు పలుకుతున్నాయి. సరైన కూరగాయలు పేదలు కొనుగోలు చేయక పచ్చడి మెతుకులతో సరిపెడుతూ అనారోగ్యం పాలవుతున్నారు. పేద కుటుంబాలలోని బాల్యంలో పోషకాహార లోపం స్పష్టంగా కనిపిస్తుంది.

4,30,521 ఎకరాల్లో వర్షాకాలం సాగు...

వచ్చే వర్షాకాలంలో మహబూబాబాద్ జిల్లాలో రైతులు 4,30,521 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేయనున్నట్లు వ్యవసాయ శాఖ ప్రణాళిక రూపొందించారు. గత ఏడాది 4,29,790 ఎకరాలు ఉండగా ఒక 1000 ఎకరాలు సాగు పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు నివేదికలు సిద్ధం చేశారు. ఇందులో 2,15,278 ఎకరాల్లో వరి, 53,037 ఎకరాలలో మొక్కజొన్న, 84,070 ఎకరాల్లో పత్తి, 1,72 ఎకరాలలో పెసర పంట, 1,236 ఎకరాల్లో కందులు, 68 వేల 133 ఎకరాలు మిర్చి, 1,870 ఎకరాల్లో పసుపు పంట సాగు అయ్యే అవకాశం ఉన్నట్లు అధికారులు నివేదికలు రూపొందించారు

1,13,719.43 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం...

మహబూబాబాద్ జిల్లాలో రాబోయే వర్షాకాలంలో రైతులు 4,30,521 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేస్తారని దానికి రైతాంగానికి 113719,43 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరమవుతాయని అధికారులు ప్రణాళికలు రూపొందించారు. 33,903.53 మెట్రిక్ టన్నుల యూరియా, 21,526.05 మెట్రిక్ టన్నుల ఎంఓపి, 25,831.26 మెట్రిక్ టన్నుల డీఏపి, 32,289.8 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 169.52 మెట్రిక్ టన్నుల ఎస్ఎస్‌పీ అవసరమని అధికారులు నివేదికలు రూపొందించారు.



విత్తన ప్రణాళిక ఇలా...

జిల్లాలో వచ్చే వేసవిలో నాలుగు లక్షల 30,521 ఎకరాల సాగు గాను 56,735.25 వరి విత్తనాలు, 4347.45 క్వింటాల మొక్కజొన్న విత్తనాలు, ఒక వెయ్యి 40.88 క్వింటాళ్ల పత్తి విత్తనాలు,17.01 వేరుశనగ విత్తనాలు, 0.51 క్వింటాల నువ్వుల విత్తనాలు, 212.18 క్వింటాల మినుములు విత్తనాలు, 111.57 పెసర విత్తనాలు, 36.39 కందుల విత్తనాలు, 73.70 మిర్చి విత్తనాలు రైతాంగానికి అవసరం అవుతాయని ప్రణాళికలు రూపొందించారు.

విత్తనాల కోసం రైతుల ఆందోళన...

రాబోయే వర్షాకాలంలో వర్షాలు పుష్కలంగా కురుస్తాయని ఇప్పటికే వ్యవసాయ అధికారులు ప్రకటించిన నేపథ్యంలో విత్తనాలు దొరుకుతాయో లేదో అని అన్నదాతల్లో ఆందోళన నెలకొంది.జిల్లాకు ఇప్పటివరకు కేవలం 100 క్వింటాళ్ల పత్తి విత్తనాలు మాత్రమే వచ్చాయి. ఇంకా మిరప, పెసర, కంది, మొక్క జొన్న, వరి విత్తనాలు అందుబాటులో లేవు. వ్యాపారులు విక్రయించడం లేదు. దీంతో విత్తనాలు వస్తాయో రావో దొరుకుతాయో దొరకవో అని రైతుల్లో ఆందోళన నెలకొంది.

విత్తన రాయితీ ఎత్తివేసిన ప్రభుత్వం...

రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నిరకాల విత్తన రాయితీలను ఎత్తివేసింది. కేవలం రైతులు సేంద్రీయ ఎరువులకు వినియోగించే జనుము, జీలుగా, పల్లి, పెసర విత్తనాలు మాత్రమే 60 శాతం రాయితీపై సరఫరా చేస్తున్నారు. అర ఎకరానికి వినియోగించే ఒక ప్రతి ప్యాకెట్ రూ.864 ధర నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు. గత ఏడాది నాణ్యమైన పత్తి విత్తనాలు దొరకకపోవడంతో రైతులు గుంటూరు, మంచిర్యాల పెద్దపల్లి జిల్లాలకు వెళ్లి నాణ్యతలేని విత్తనాలు కొనుగోలు చేసి తీవ్రంగా నష్టపోయారు.

రాయితీపై ఏ విత్తనాలు లేవు : డిఏఓ అభిమన్యుడు

మహబూబాబాద్ జిల్లాలో రైతాంగానికి ఎలాంటి విత్తనాలపై రాయితీలు లేవని డీఈవో అభిమన్యుడు తెలిపారు. రైతులకు కేవలం పచ్చిరొట్ట విత్తనాలు అయినా జనుము, జీలుగా, పల్లి, పెసర విత్తనాలపై 60 శాతం రాయితీతో రైతన్నకి ఇస్తామని తెలిపారు. ఇతర పప్పు దినుసులు, పత్తి, మిర్చి, కూరగాయల విత్తనాలపై ఎలాంటి రాయితీ లేదని స్పష్టం చేశారు.

మిషన్ భగీరథ పనులు వేగవంతం చేయాలి

- మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలో చేపట్టిన మిషన్‌భగీరథ పనులు త్వరగా పూర్తి చేసి శివారు కాలనీలకు నీళ్లు ఇవ్వాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి సూచించారు.శనివారం మహబూబాబాద్ పట్టణంలోని వివేకానంద సెంటర్ వద్ద జరుగుతున్న మంచినీటి పైపులైన్ ఇంటర్ కనెక్షన్ పనులను పరిశీలించి సూచనలు చేశారు. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మరో 10 రోజుల్లో వర్షాకాలం ప్రారంభమవుతున్నందున పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ లేకుండా చూడాలని సూచించారు. వర్షాకాలం వచ్చేనాటికి అన్ని శివారు కాలనీలకు ఇంటింటికి పైపులైన్లు కులాయిలా నిర్మాణం పూర్తి ఎలా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న,13వ వార్డు కౌన్సిలర్ దండెబోయిన వెంకన్న, గోగుల రాజు డౌలాగర్ శంకర్, చిదిరాల శరత్ తదితరులు పాల్గొన్నారు.

జీలుగు, జనుము విత్తనాలు పంపిణీ



నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో రైతులకు సబ్సిడీ పై జీలుగ, జనుము విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం మండల వ్యవసాయ శాఖ అధికారి రాంజీ నాయక్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జీలుగులు మొత్తం బాగ్స్ 834 వచ్చాయని, 30 కేజీలకు గాను 2,790, రైతుకీ సబ్సిడీ 1,674 పోనూ మిగిలిన అసలు ధర 1116 రూపాయలని, జనుము 40 కేజీలు 300 బాగ్స్ వచ్చాయని, 40 కేజీలా బాగ్స్‌కు గాను 3,620 రూపాయలని, సబ్సిడీ 2,172 రూపాయలు పోను మిగిలిన అసలు ధర 1,448 రూపాయలకు రైతులకు అందించడం జరుగుతుందని తెలిపారు. మండల రైతులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సకాలంలో విత్తనాలు వేసుకొని అధిక దిగుబడి వచ్చేలా చేసుకోవాలని పలు సూచనలు ఇచ్చారు. రైతులు భూమి పట్టాదారు పాసు బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సురేష్, మండల రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో 14 వార్డులో శనివారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి మూడవ వార్షికోత్సవ కళ్యాణ వేడుకలు ఘ నంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ దంపతులు, కాంగ్రెస్ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య, 14 వ వార్డ్ కౌన్సిలర్ పోతురాజు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సత్తర్‌పై చర్యలు తీసుకోవాలి : పీడీఎస్‌యూ



నవతెలంగాణ-మహబూబాబాద్

పీడీఎస్‌యూ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్ పై దాడి చేసి గాయపరిచిన కానిస్టేబుల్ సత్తర్‌పై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. శనివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక బట్టు అంజయ్య స్మారక భవనంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ శ్రీనివాస్ పై నిన్న రాత్రి తాండూర్ పోలీసు స్టేషన్‌కి చెందిన కానిస్టేబుల్ సత్తర్ భౌతిక దాడి చేశాడు. ఇది ముమ్మాటికి అప్రజాస్వామిక చర్యఅని, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. తక్షణమే శ్రీనివాస్ పై దాడి చేసి గాయపర్చిన కానిస్టేబుల్ సత్తర్‌ను విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా నాయకులు గొడిశాల మనోజ్ కుమార్, ప్రవీణ్, భరత్, జైపాల్, అఖిల్ పాల్గొన్నారు.

పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు

నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో పేకాటఆడుతున్నారనే సమాచారం మేరకు మహబూబాబాద్ డీఎస్పీ ఆదేశానుసారం సిబ్బందితో కలిసి పేకాట అడుతున్న 9 మందిని, వారి వద్ద నుంచి 40,850 నగదు, 5 సెల్ ఫోన్స్, పేకముక్కలు స్వాధీనం చేసుకొని నిందితులను పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ మౌలానా తెలిపారు.

గుడంబారహిత మండలంగా చేస్తాం

- ప్రొహిబిషన్ ఎక్సైజ్ వరంగల్ అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్ రావు



నవతెలంగాణ-తొర్రూరు

మండలాన్ని గుడుంబా రహిత మండలంగా చేస్తామ ని ప్రొహిబిషన్ ఎక్సైజ్ వరంగల్ అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్‌రావు అన్నారు. శనివారం తొర్రూరు ప్రొహిబిషన్ ఎక్సైజ్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మూడు నెలల్లో ఈ ప్రాంతాన్ని గుడుంబా రహిత ప్రాంతంగా చేయాలని ప్రణాళికలు రూపొందించుతున్నామన్నారు. జూన్ 1నుంచి అవగాహన కల్పించేందుకు సదస్సులు ఏర్పాటు చేస్తామని, ప్రజలు, వ్యాపారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ సూపరింటెం డెంట్ రవికిరణ్, సిఐ ప్రవీణ్, ఎస్ఐలు పాల్గొన్నారు.

భూ వివాదంలో కేసు నమోదు

నవతెలంగాణ-దంతాలపల్లి

మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలో భూ వివాదంలో ముగ్గురిపై దాడి చేసిన ఘటనలో ఆరుగురుపై శనివారం కేసు నమోదైనట్లు ఎస్సై కరుణాకర్ తెలిపారు. వివరాల ప్రకారం ఈనెల 16న భూ వివాదంలో కారుపోతుల వెంకటమ్మ, కారుపోతుల కృష్ణయ్య, కారుపోతుల నరసయ్యలపై దాడి చేసిన కారుపోతుల సోమయ్య, కారుపోతుల భద్రమ్మ, నందారపు సునీత, అయిత కొండలయ్య మోర బిక్షం, నందారపు వెంకన్నలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ప్రమాదవశాత్తు ఉరి పడి బాలుడు మృతి



జనగామ : ప్రమాదవశాత్తు ఉరి పడి బాలుడు మృతి చెందిన సంఘటన జనగామ మండలం గానుగుపాడులో చోటు చేసుకుంది. బాలుడు తండ్రి తెలిపిన వివరాల ప్రకారం గానుగుపాడు గ్రామానికి చెందిన సంపత్(9) శనివారం ఆడుకుంటూ ఇంట్లోని బాత్రూంలోకి వెళ్లాడు. నాయనమ్మకు సహాయం కోసం పట్టుకోవడానికి బాత్రూంలో ఏర్పాటు చేసిన చీరలో చిక్కుకున్నాడు. తప్పించుకునే ప్రయత్నంలో మెలికలు పడి ఉరి బిగిసింది. తల్లి బట్టలు పిండడానికి వెళ్ళగా చీరకు ఊగులాడుతూ చనిపోయినట్లు తెలిపారు.ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సృజన్ తెలిపారు.

కాలానుగుణ మార్పుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- డీఎం అండ్ హెచ్ఓ కళావతి బాయి



నవతెలంగాణ-మహబూబాబాద్

కాలానుగుణంగా వాతావరణంలో వచ్చే మార్పులు, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత లోపించడం వలన వివిధ రకాల వ్యాధులు సంక్రమిస్తాయని, ఇందుకు వైద్య ఆరోగ్య శాఖ, సంబంధిత విభాగాలైన పంచాయతీ, గ్రామీణ నీటి సరఫరా, గ్రామీణ అభివృద్ధి శాఖలు వివిధ చర్యలు, ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, ప్రజల భాగస్వామ్యం, సహకారం ఎంతో అవసరం అని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. కళావతి బాయి పేర్కొన్నారు. శనివారం మహబూబాబాద్‌లో సబ్ యూనిట్ ఆఫీసర్ హెల్త్ సూపర్ వైజర్‌ల, హెల్త్ అసిస్టెంట్లకు రాబోయే వర్షా కాలంలో తీసుకోవాలిసిన జాగ్రత్తలపైన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సిబ్బంది ప్రతిరోజు క్షేత్ర స్థాయిలో వారికి కేటాయించిన గ్రామాలలో వర్షాకాలంలో నీటి ద్వారా, దోమల ద్వారా వ్యాప్తి చెందే అతిసార, పచ్చకామెర్లు, గ్యాస్ట్రో ఎంటరైటిస్, మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, ఫైలేరియా, మెదడు వాపు, ఇతర వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక పారిశుధ్య చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య సమస్యలు ఏమైన వున్నాయా తెలుసుకోవాడనికి నిరంతరం గృహ సందర్శన చేసి వారికి తగిన సలహాలు సూచనలు మందులు ఇవ్వాలని తెలిపారు. కీటక జనిత వ్యాధుల నివారణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మలేరియా,ఫైలేరియా,మెదడు వాపు వ్యాధి కలిగించేఎనాఫిలిస్, క్యూలెక్స్ దోమలు ఎక్కువగా నీటి నిల్వలు, మురికి గుంటలు, సెప్టిక్ ట్యాంక్‌లలో వృద్ధిచెందుతాయని, డెంగ్యూ, చికున్ గున్యా వ్యాప్తి చేసే ఏడిస్ దోమలు ఇండ్లలో, పరిసరాలలో నిల్వ ఉండే కొద్దిపాటి నీటిలో కూడా పెరుగుతాయని, ఇవి ఎక్కువగా పగటి పూట కుట్టుతాయని, డెంగ్యూ వ్యాధి ఎలిసా టెస్ట్ ద్వారా నిర్ధారించబడుతుందని తెలిపారు. వారానికి ఒక రోజు డ్రైడేగా పాటించాలని అన్నారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ అంబరీష మాట్లాడుతూ తప్పనిసరిగా క్లోరినేషన్ చేసిన లేదా కాచి చల్లార్చి వడపోసిన నీటినే త్రాగుటకు ఉపయోగించాలని, పైపులైన్‌ల లీకేజీలను వెంటనే సరి చేయాలని, నల్లాలు గుంతలలో ఉన్నట్లైతే మూసివేయాలని పేరుకొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓలు అంబరీష, డాక్టర్ మురళీధర్, పిఓ ఎన్‌సిడి డాక్టర్ నాగేశ్వర్ రావు, డాక్టర్ సుధీర్ రెడ్డి, డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్, ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్‌లు మహేందర్ రెడ్డి, పురుషోత్తమ్, కేవి రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్‌లు గోపిచంద్, శ్రీనివాస్, హెచ్ఈఓ రామకృష్ణ, ఎన్‌హెచ్ఎం డిపిఓ రుక్ముద్దీన్, సూపర్ వైజోర్‌లు, హెల్త్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నకు పట్టభద్రుల అండదండ

నవతెలంగాణ-మహబూబాబాద్

నల్గొండ, వరంగల్, ఖమ్మం ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు యువత అండగా నిలవాలని తెలంగాణ కాకతీయ ప్రైవేట్ కాలేజ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సంకెపల్లి శ్రీనివాస రెడ్డి కోరారు. శనివారం స్థానిక బ్యాంక్ కాలనీలోని టీపీసియల్ఏ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి ఓడెలు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరుద్యోగులు, ప్రైవేట్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పట్లజర్నలిస్టుగాఅవిశ్రాంతంగా పోరాడుతున్న తీన్మార్ మల్లన్న కృషికి గుర్తింపుగా తెలంగాణ (కాకతీయ) ప్రైవేట్ కాలేజ్ లెక్చరర్స్ అసోసియేషన్ ఏక గ్రీవంగా మద్దతు నిచ్చి అతని గెలుపు కోసం తీవ్రంగా కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి కె.కుమార్, రాష్ట్ర కార్యదర్శి సంపత్, రాష్ట్ర కోశాధికారి మోహన రావు, రాష్ట్ర కార్య వర్గ సభ్యులు రాజేంద్ర ప్రసాద్, రాధిక, కవిత, ఫాతిమా, శిరీష, శివకుమార్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

గార్ల : నిరుద్యోగుల సమస్యలపై ప్రశ్నించే గొంతుకుగా నిలిచిన తీన్మార్ మల్లన్న ను పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎమ్మెల్సీగా గెలిపించి ఉద్యోగాలు సాధించుకుందామని కాంగ్రెస్ మండలాధ్యక్షులు ధనియకుల రామారావు పిలుపు నిచ్చారు. మండలంలోని కృష్ణ తార ఫంక్షన్ హాల్‌లో ముల్కనూరు ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలోని పట్టభద్రులకు శనివారం కాంగ్రెస్ అధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీలు నిరుద్యోగులను, ఉద్యోగులను అన్ని రకాలుగా మోసం చేసి వారి జీవితాలను ఫణంగా పెట్టి ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా మాయమాటలతో అనేక రకాలుగా మోసాలు చేశారని మండిపడ్డారు .పదేండ్ల పాలనలో నోటిఫికేషన్‌లు ఇవ్వకుండా, పరీక్ష పేపర్‌లు లీక్‌లు చేసి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడారని ఆవేదన వెలిబుచ్చారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు భూక్య నాగేశ్వరరావు, గంగావత్ రాంసింగ్, బి.సుందర్, జె.సాగర్ బాబు, చిలక బాబు, భీముడు, వై. రాజశేఖర్, ఎస్.కె యాకూబ్ పాష, సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం : ఖమ్మం, వరంగల్, నల్లగొండ నియోజకవర్గం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారంను నిర్వహించి ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డు మెంబర్ పోతుగంటి సుమన్, పగడాల శ్రీనివాస్, వీరబోయిన సంపత్, గంద్రాతి బాస్కర్ రెడ్డి, బీరెడ్డి శ్రీనివాస్, రావుల శ్రీనివాస్, ఖాదర్, జానీ, రాంబాబు, గ్రాడ్యుయేట్స్ తదితరులు పాల్గొన్నారు.

కష్టపడ్డ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

- మాజీ జెడ్పీటీసీ హెచ్.వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-నెల్లికుదురు

కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసి ఇటీవల మరణించిన కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు సాలుగు పూర్ణచందర్ కుటుంబాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటామని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ జెడ్పీటీసీ హెచ్. వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన సలుగు పూర్ణచందర్ కుటుంబానికి 60,000 ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రత్నపురం యాకయ్య ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సలగు పూర్ణచందర్ మృతి చెందడం పార్టీకి తీరని లోటని అన్నారు.

ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కార్యకర్తలు ఎంతో మంది ముందుకు వచ్చి రూ.60 వేల రూపాయలను ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారని అన్నారు. అంతే కాకుండా మండల నాయకులు, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ఆ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారని అన్నారు.



ఎమ్మెల్యే పరామర్శ...

మండల కేంద్రంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు ఇటీవల మృతి చెందగా ఆయన పదవరోజు కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గుగులోతు బాలాజీ నాయక్ నాయిని సత్యపాల్ రెడ్డి, కాసం లక్ష్మారెడ్డి, కాసం రంజిత్ రెడ్డి, మండలాధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర్లు, గ్రామాధ్యక్షుడు యాకయ్య, మౌనేందర్, క్రాంతి రెడ్డి, రాజేష్, పూర్ణచందర్, శ్రీశైలం యాదవ్, లింగమూర్తి, లక్కీ, యాలాద్రి, బాలాజీ, నరసయ్య, వెంకన్న, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

విత్తనాల కొనుగోలులో జాగ్రత్తలు తీసుకోవాలి

- మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్ రెడ్డి



నవతెలంగాణ-నెల్లికుదురు

రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి వల్లంల ప్రవీణ్ మాట్లాడుతూ రైతు సోదరులు లేబుల్ లేని, లూజ్ విత్తనాలు కొనకూడదని, లైసెన్స్ పొందిన డీలర్ వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, లాట్ నెంబరు, బ్యాచ్ నంబరు ఎక్స్పైరీ డేటు, ఎమ్మార్పీ రేటు అన్ని చూసుకొని మాత్రమే కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. విత్తనాలు కొన్న తర్వాత తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని, పంట కోత అయిపోయే వరకు రసీదును జాగ్రత్తగా ఉంచుకోవాలని అన్నారు. అనంతరం మండలంలోని వివిధ క్లస్టర్ల పరిధిలో చిన్నముప్పారం క్లస్టర్ ఏఈఓ ముజాహిద్, చిన్ననాగారం క్లస్టర్ ఏఈఓ సుమన్, మునిగలవీడు క్లస్టర్ ఏఈఓ కల్యాణి, ఆలేరు క్లస్టర్ ఏఈఓ శిరీష, యెర్రబెల్లిగూడెం క్లస్టర్ ఏఈఓ చందనలు గ్రామాల్లో రైతులకు అవగాహన నిర్వహించారు. రైతులకు ఎటువంటి అనుమానం వచ్చిన కూడా వెంటనే సంబంధిత విస్తరణాధికారి లేదా వ్యవసాయ మండల అధికారికి తెలియజేసినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఎరువులు సకాలంలో సబ్సిడీపై అందించాలి

గార్ల : రానున్న వ్యవసాయ సీజన్‌లో నాణ్యమైన విత్తనాలు, ఎరువులను సకాలంలో రైతులకు సబ్సిడీపై ప్రభుత్వం అందించాలని న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి హలావత్ లింగన్న డిమాండ్ చేశారు. స్థానిక ఎన్‌డి కార్యాలయంలో ఎస్.మనోహర్ అధ్యక్షతన శనివారం జరిగిన ఎఐకేయంఎస్ మండల సదస్సులో పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభంలోపే జూన్ నెలలోనే ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు అవసరమైన యంత్ర పరికరాలను 50 శాతం సబ్సిడీపై అందించాలని, రైతాంగానికి పూర్తి సబ్సిడితో యంత్ర పరికరాలు ప్రభుత్వం ఉచితంగా ఇవ్వాలని, నూతన రుణాలు అందించేందుకు మార్గ దర్శకాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫసల్ భీమా పథకం ప్రీమియం ప్రభుత్వ మే చెల్లించి అందరికీ ఇవ్వాలని, వడగండ్ల వర్షంతో నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి జి.సక్రు, నాయకులు యం.వీరభద్రం, బి.మంగీలాల్, సిహెచ్. గణేష్, వి.సక్రు, ఐ. భద్రాజీ తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

గార్ల : రానున్న వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య అధికారులు, సిబ్బంది ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని జిల్లా డిప్యూటీ డియం అండ్ హెచ్‌వో డాక్టర్ అంబరీష అన్నారు. మండలంలోని ముల్కనూరు పిహెచ్‌సిని శనివారం జిల్లా వైద్య అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంబరీష మాట్లాడుతూ రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఇంటింటికీ వెళ్ళి ఇంటి పరిసరాలలో మురుగునీటి నిల్వలు లేకుండా దోమలు పెరగకుండా పరిశుభ్రంగా ఉండే విధంగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య అధికారులు, సిబ్బంది ప్రజలకు సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో సాధారణ ప్రసావాలు పెంచేందుకు సమిష్టిగా కృషి చేయాలని, రోగులకు అందిస్తున్న సేవలను రికార్డులలో నమోదు చేయాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు రాజ్ కుమార్ జాదవ్, పృధ్వీ, ఎస్‌యూవో శ్రీనివాస్, సిబ్బంది సక్కుబాయి, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలకు పండ్ల పంపిణీ



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు శనివారం శీతల పానీయం, పండ్ల పంపిణీ చేశారు. పట్టణ కేంద్రంలోని గోశాలకు తూర్పాటి రవి ఐదువేల రూపాయల విలువచేసే రెండు క్వింటాల తౌడును, పెద్దముప్పారం గ్రామంలో గల అమ్మఒడి అనాధాశ్రమానికి మందుల యాకయ్య బిర్యానీ, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రావుల అనిల్ రెడ్డి, కే.పాపిరెడ్డి, కే.నరసింహారెడ్డి, మోతే అశోక్ రెడ్డి, రాములు, గడిల పుల్లయ్య, వేల్పుల ఐలయ్య, వేల్పుల వెంకటస్వామి, మహంకాళి సంపత్, చెట్టుపెల్లి శ్రీను, బాల్య అశోక్, బండ అమరేందర్, ఆర్కేఆర్ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక క్వారీల్లో ఉపాధి కల్పించాలని నిరసన

ఇసుక డంపింగ్ పనులను అడ్డుకున్న గ్రామస్తులు

నవతెలంగాణ-మహదేవపూర్



మండలంలోని మేడిగడ్డ దిగువన కొత్తగా ఏర్పాటు చేసిన ఇసుక రీచ్‌లలో ఇసుక డంపింగ్ పనులను శనివారం అంబట్‌పల్లి, మెడిగడ్డ గ్రామస్తులు అడ్డుకున్నారు. మేడిగడ్డ బ్యారేజి దిగువన ఇసుక రీచులను ప్రభుత్వం గుర్తించి సొసైటీలకు అప్పజెప్పింది. ఆయా ఇసుక రిచ్‌ల్లో మ్యాన్యువల్ పద్ధతిలో ఇసుక డంపింగ్ నిర్వహించాల్సి ఉండగా 2,3,4 రీచ్‌లలో ఇసుక భారీ యంత్రాలతో డంపింగ్ చేస్తున్నారు. ఇసుక రీచ్ లలో నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టర్లు భారీ యంత్రాలతో డంపింగ్ చేస్తున్నారు. దాన్ని నిరసిస్తూ గ్రామస్తులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ పనులను అడ్డుకొని అక్కడ వున్నా కాంట్రాక్టర్లను నిలదీశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
ఆదివారం మే 26, 2024 www.navatelangana.com

పశువుల అక్రమ రవాణా అడ్డగింపు

అదుపులోకి 10 మంది నిందితులు

నవతెలంగాణ-గోవిందరావుపేట



అక్రమంగా 5వాహనాలలో పశువులను తరలిస్తున్న 29పశువులను శనివారం పట్టుకున్నట్లు పసర ఎస్సై కమలాకర్ తెలిపారు. ఎస్ఐ కమలాకర్ కథనం ప్రకారం.. ఉదయం తన సిబ్బందితో కలిసి పసర పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఒక డీసీఎం, నాలుగు బొలెరో వాహనాలలో అక్రమంగా తరలిస్తున్న 29పశువులను పట్టుకు న్నట్టు తెలిపారు. వాహనాలలో ఉన్న వ్యక్తులను విచారించగా పశువులను చర్ల నుండి అక్రమ రవాణా చేస్తున్నామని ఒప్పుకోవడంతో నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.



ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్లన్నను గెలిపించాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి

ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో మీ మొదటి ప్రాధాన్యత ఓటు మల్లన్నకే వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయితే ప్రకాష్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలుతో కలిసి మాట్లాడారు. రాష్ట్ర ప్రజల తరుపున ప్రశ్నించే వ్యక్తి తీన్మార్ మల్లన్న కు ఎమ్మెల్సీ ఎన్నికల్లో భూపాలపల్లి నుండి అత్యధిక మెజారిటీతో ఇవ్వాలని పిలుపునిచ్చారు. తీన్మార్ మల్లన్న గెలుపు కొరకు ప్రతీ ఒక్కరూ కష్టపడాలని సూచించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు చల్లూరి మధు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామ్ నర్సింహారెడ్డి, అప్పం కిషన్, కేతరాజు సాంబమూర్తి, పైడిపల్లి రమేష్, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, కౌన్సిలర్ శిరుప అనిల్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

రాకేష్‌రెడ్డిని భారీ మెజారితో గెలిపించాలి

మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-రేగొండ

ఖమ్మం, నల్గొండ వరంగల్ పట్టభద్రుల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణరెడ్డి కోరారు. శనివారం రేగొండ, గోరుకొత్తపల్లి మండలంలో రాకేష్‌రెడ్డి గెలుపు కోసం గోరి కొత్తపల్లి మండల కేంద్రంతో పాటు, రేగొండ మండలంలోని రాయపల్లి, కనపర్తి, నాగుర్లపల్లి, రేపాక,రేపాకపల్లి గ్రామాల్లో పర్యటించిన ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రజేందర్, నాయకులు సామల పాపిరెడ్డి, కొలుగూరి రాజేశ్వరరావు, కొలెపాక బిక్షపతి, మాదాడి కరుణాకర్ రెడ్డి, హమీద్ తిరుపతి రావు, తదితరులు పాల్గొన్నారు.

బతికి ఉండగానే..చనిపోయినట్టు సర్టిఫికెట్

పింఛన్ నిలిపేసిన కార్యదర్శి

నవతెలంగాణ-మహదేవపూర్



మండలంలోని సూరారం గ్రామానికి చెందిన పెండ్యాల సమ్మయ్యకు 2002 ఆగస్టులో వృద్ధాప్య పింఛన్ మంజూరైంది. 2023 జూన్ వరకు పింఛన్ వచ్చేది. అయితే గ్రామ కార్యదర్శి తాను చనిపోయినట్టుగాపై అధికారులకు చెప్పడంతో పింఛన్ నిలిపేశారని, దీనిపై విచారణ జరిపి మళ్లీ పింఛన్ మంజూరు చేయించాలని బాధితుడు శనివారం ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా అధికారులు తనకు న్యాయం చేసి, తనకు అన్యాయం చేసిన గ్రామ కార్యదర్శిపై విచారణ జరిపించి తగు చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు.



కొడుకు హత్య కేసులో నిందితుడు అరెస్ట్

ఆరు నెలల క్రితం జరిగిన హత్య

నవతెలంగాణ-రేగొండ

వ్యాపారం దివాలా తీయడానికి కారణం కన్నకొడుకేనని, చెప్పిన మాట కొడుకు వినడం లేదనే కారణంతో కన్న తండ్రి కసాయిగా మారి కొడుకును హతమార్చిన ఘటనను పోలీసులు ఛేదించి నిందితున్ని అరెస్టు చేశారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో చిట్యాల సిఐ దగ్గు మల్లేష్‌యాదవ్, ఎస్సై ఎస్. రవికుమార్ విలేకరుల సమావేశంలో హత్య వివరాలను వెల్లడించారు. మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన పెరుగు లింగమూర్తి కుమారుడు సాయిగణేష్ గతేడాది నవంబర్‌లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు అప్పటి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం వివరాలలలో అనుమానం రావడంతో విచారణ చేపట్టగా హత్య విషయం వెల్లడైనట్లు సిఐ మల్లేష్ యాదవ్ తెలిపారు. విచారణ చేపట్టగా మృతుడి తండ్రి చేసినట్లు నిర్ధారణ కావడంతో నిందితున్ని అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే నారాయణపురం గ్రామానికి చెందిన పెరుగు లింగమూర్తి సూపర్ మార్కెట్ వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్నాడు. అతని చిన్న కుమారుడు సాయి గణేష్ (23) చదువులో రాణించక పోవడంతో పరకాలలోని సూపర్ మార్కెట్ వ్యాపారాన్ని అప్పగించాడు. సూపర్ మార్కెట్ వ్యాపారం దివాలా తీయడానికి కారణం కొడుకేనని భావించిన లింగమూర్తి చెప్పిన మాట వినడం లేదని ఎలాగైనా అడ్డు తొలగించుకోవాలని పథకం ప్రకారం సాయి గణేష్‌ను హతమార్చాడని చిట్యాల సిఐ తెలిపారు. ఈ ఘటనలో లింగమూర్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు సిఐ పేర్కొన్నారు.

జీపీ రికార్డులను పరిశీలించిన డీపీఓ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండలంలోని సూరారం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని శనివారం శనివారం డివిజనల్ పంచాయతీ అధికారి వీరభద్రం పరిశీలించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. అనంతరం సిగ్రేషన్ షెడ్, కంపోస్ట్, ఎరువు తయారీ, నర్సరీ, ప్రకతి వనరులను పరిశీలించారు. డీపీఓ వెంట గ్రామ కార్యదర్శి అంజలి, కారోబార్ రాజమౌళి, గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.

తీన్మార్ మల్లన్నను అధిక మెజార్టీతో గెలిపించాలి

మంగపేట : పట్టభద్రుల ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను అధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య కోరారు. శనివారం మండలంలోని దోమెడ, తక్కెళ్లగూడెం, చింతకుంట, నిమ్మగూడెం, తిమ్మాపురం గ్రామాల్లో యానయ్య ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు బ్లాక్ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పంప్‌హౌస్ పునరుద్ధరణ పనుల్లో వేగం పెంచాలి

భూపాలపల్లి కలెక్టర్ భవేశ్‌మిశ్రా

ఇరిగేషన్ అధికారులతో సమీక్ష

నవతెలంగాణ-భూపాలపల్లి



మండలంలోని మహాదేవపూర్, బీర సాగర్ వద్ద పంప్ హౌస్ పునరుద్ధరణ, మరమ్మత్తు పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో బీరసాగర్ పంప్‌హౌస్ మరమ్మత్తు పనులు, మందిరం, ఎర్ర చెరువులకు చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నుండి నీటి సరఫరా తదితర అంశాలపై రెవెన్యూ, ఇరిగేషన్, విద్యుత్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంప్‌హౌస్ పునరుద్ధరణ పనులు పురోగతిలో ఉన్నాయని, వేగం పెంచాలని సూచించారు. పంప్‌హౌస్ ముంపునకు గురికాకుండా కాంక్రీట్‌తో పటిష్టమైన రక్షణ గోడ నిర్మించాలని తెలిపారు. పంప్‌హౌస్ వద్ద గోదావరిలో ఇసుక తీసేందుకు ఎన్‌జీటీ అనుమతి తీసుకోవాలని తెలిపారు. పంపులు, మోటార్లు ఓవర్‌హాలింగ్ కోసం ఎలక్ట్రో-మెకానికల్ స్పేర్ పార్ట్స్ ఆర్డర్ చేసినట్టు తెలిపారు. నీటిని పంప్ చేయడానికి ఏజెన్సీ జులై 10వ తేదీ వరకు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీ మేరకు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. మందిరం చెరువుకు అవసరమైన 190మీటర్లకు 84మీటర్లు మేర పూర్తి చేసారని 106 మీటర్ల పూర్తి చేయాల్సి ఉన్నట్లు తెలిపారు. గారేపల్లి పంప్‌హౌస్ వద్ద సబ్‌స్టేషన్ నిర్మాణం పనులను 15రోజులలోపు పూర్తి చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. గారేపల్లి చెరువు అభివద్ధి కోసం భూసేకరణ, పైపులైన్ వేయడం పోలారం, రుద్రారం ట్యాంకుల భూ సేకరణకు ప్రతి పాదనలు అందచేయాలన్నారు. మందిరం, ఎర్రచెరువు, కొత్త ట్యాంక్, గారెపల్లి ట్యాంక్ మరమ్మతులు, పునరుద్ధరణ జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎర్ర చెరువు బండ్ నిర్మాణం పురోగతిలో ఉందిని, అటవీ భూమి కోసం గ్రామసభ నిర్వహించాల్సి ఉన్నట్లు తెలిపారు. విద్యుత్ లైన్ మార్చే ప్రాంతాలకు ఇరిగేషన్ అధికారులు విద్యుత్ శాఖకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఈ ఈ యాదగిరి, విద్యుత్ ఎస్ ఈ మల్చూర్, ఆర్డిఓ మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్ కేసు

జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్

సిసిఎస్‌సిఐ ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా టీం

విత్తన డీలర్స్‌తో అవగాహన సదస్సు

నవతెలంగాణ-ములుగు



నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్‌లు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ విత్తన వ్యాపారులకు హెచ్చరించారు. జిల్లా కేంద్రంలో గల డిఎల్ఆర్ గార్డెన్ లో పెస్టిసైడ్స్, విత్తన డీలర్లతో నకిలీ విత్తనాలను అరికట్టడానికి జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చందర్‌తో కలిసి శనివారం జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ అవగాహన సమావేశం నిర్వహించారు.కాగా ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో జిల్లా లో గల పెస్టిసైడ్స్, విత్తన డీలర్స్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్పీ డాక్టర్ శబరీష్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలం(పంట కాలం)సందర్భంగా నకిలీ విత్తనాలను అరికట్టే ఉద్దేశంతో ఈ అవగాహన సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని,ప్రతి ఒక్క రైతు లేదా డీలర్ షాప్ ఓనర్ ఎవరైనా విత్తనాలు కొనేముందు క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి సరిచేసుకోవాలని ఎవరైనా రైతులకు నకిలీ విత్తనాలు అమ్మిన లేదా అధిక ధరలకు విత్తనాలను అమ్మిన వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు రుజువు అయితే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయడమే కాదు అవసరమనుకుంటే వారిపై పిడి యాక్టులు నమోదు చేసి జైలుకు వెళ్లేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. పోలీస్ శాఖ తరపున ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలలో ఎస్ఐ , సిఐ అధ్యక్షతన నకిలీ విత్తనాల పై అవగాహన సదస్సులు నిర్వహిస్తామని ఇప్పటికే కలెక్టర్ ఆధ్వర్యంలో రెండు టాస్క్ ఫోర్స్ టీంలు పోలీస్ శాఖ నుండి నలుగురు అధికారులను కేటాయించడం జరిగిందని ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే స్థానిక పోలీస్ వారికి లేదా సిఐ సిసిఎస్ 8712670115 కి కాల్ చేసి సమాచారం అందించాలని నకిలీ విత్తనాలను అరికట్టడంలో సీడ్ డీలర్స్, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చందర్, ఉప వ్యవసాయ అధికారి శ్రీపాల్, సిసిఎస్ సిఐ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీధర్, సిఐ మేకల రంజిత్ కుమార్, ఎస్ఐ వెంకటేశ్వర్, ఎస్ఐ వెంకటాపూర్ చల్ల రాజు, ఎస్ఐ పస్రా కమలాకర్ పాల్గొన్నారు.

సర్కారు బడికి సై...

ఆసక్తి చూపుతున్న తల్లిదండ్రులు

మంచి ఫలితాలతో పెరుగుతున్న డిమాండ్

ఇంగ్లీష్ మీడియం,డిజిటల్ తెరలతో బోధన

నవతెలంగాణ-మల్హర్‌రావు



ప్రభుత్వ పాటశాలలు మెరుగు పడుతున్నాయి.గతంలో ప్రభుత్వ పాటశాలలు అంటే శిథిల భవనాలు,బోధన సరిగా ఉండదని,అసౌకర్యాలతో గదులు ఉంటాయనే భావన ఉండేది. దీంతో అందరూ ప్రయివేటు పాఠశాలలకు వెళ్ళడానికి మొగ్గు చూపేవారు. ప్రస్తుతం ఈ సీన్ మారిపోయింది.ప్రభుత్వ పాఠశాలల వైపు విద్యార్థులు అడుగులు వేస్తున్నారు.ఇక్కడ ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టడంతో కొన్నేళ్లుగా మంచి డిమాండ్ ఉంది.ప్రయివేటు పాఠశాలలకు చెందిన అనేకమంది విద్యార్థులు ఎంట్రన్స్ పరీక్షలు మరి ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్నారు.

నాణ్యమైన విద్య బోధన....

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యావంతులైన ఉపాధ్యాయులు ఉండడంతో నాణ్యమైన విద్యానందించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారు.దీనికి తోడుగా ప్రభుత్వం సైతం ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులకు ఆధునిక విద్యాబోధనపై శిక్షణ అందింస్తోంది.

ప్రభుత్వ పాఠశాలల మధ్య పోటీ...

కార్పోరేట్ పాఠశాల మాదిరిగా ప్రభుత్వ పాఠశాల మధ్య మరింత పోటీతత్వం పెరిగింది. దీంతో మంచి ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు పోటీ పడుతున్నారు.దాని కారణంగా పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించి వారివారి సబ్జెక్టుల్లో విద్యార్థులు మంచి మార్కులు సాధించే విధంగా ఉపాధ్యాయులు విద్య బోధన చేస్తూ 10వ తరగతిలో మంచి ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు పోటీ పడుతున్నారు.అందులో భాగంగానే ఈ ఏడాది మండలంలోని తాడిచెర్ల, మల్లారం,పెద్దతూ%శీ%డ్ల,వళ్లెంకుంట జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలల్లో,దుబ్బపేట గ్రామంలోని కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాల,ఎడ్లపల్లి గ్రామంలోని మోడల్ స్కూళ్లలో వందశాతం ఉత్తీర్ణత సాధించారు.

పాఠశాలల్లో డిజిటల్ తరగతులు...

పాలకుల ప్రత్యేక శ్రద్ధ,స్థానిక ప్రజాప్రతినిధుల కృషితో నేడు ప్రభుత్వ పాఠశాలల భవనాలను కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ నిధులు,దాతల సహకారంతో ఆధునిక భవనాలను నిర్మించారు.అందులో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించారు విద్యార్థులకు మరింత ఆధునిక విద్య అందించాలన్న లక్ష్యంతో ఆధునిక డిజిటల్ తెరలు, గ్రీన్ బోర్డ్ ఏర్పాటు చేసి బోధిస్తున్నారు.

మంచి ఫలితాలు సాధిస్తున్నాం : మల్కా భాస్కర్‌రావు

(తాడిచెర్ల హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు)



ప్రభుత్వ పాఠశాలల్లో వందశాతం ఉత్తీర్ణతను సాధిస్తున్నాం.నాణ్యమైన విద్య బోధన చేసి మంచి ఫలితాలు రాబడుతున్నాం. ప్రయివేటు పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లి దండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తున్నారు.అందుకు అనుగుణంగానే విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నాం.

జూన్ 10వరకు పాఠశాలల పనులు పూర్తి చేయాలి

భూపాలపల్లి కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-రేగొండ



జూన్ 10వ తేదీ వరకు అమ్మ ఆదర్శ పాఠశాలల్లో జరుగుతున్న పనులను పూర్తి చేయాలని జయశంకర్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. శనివారం మండలంలోని బాగిర్తిపేట, గూడెప్పల్లి, మడత పల్లి, రంగయ్యపల్లి, గోరి కొత్తపల్లి మండలంలోని రూపిరెడ్డి పల్లి, చిన్న కోడెపాక గ్రామాల్లోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిని కలెక్టర్ భవేష్ మిశ్రా ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకునేందుకు అనువుగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పనకు మరమ్మత్తు పనులు చేపట్టినట్లు తెలిపారు. పాఠశాలలు పునఃప్రారంభం నాటికి ఒక్క పని పెండింగ్ లేకుండా అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మండలంలో 26 పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పనకి కోటి 17లక్షలతో పనులు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి పాఠశాలల్లో కావలసిన మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలో విద్యుత్, మంచినీరు, మరుగుదొడ్లు, హ్యాండ్ వాష్ ప్లాట్ ఫామ్ వంటి మౌలిక వసతులుతో పాటు చిన్న, చిన్న మరమ్మత్తు పనులు సైతం పూర్తి చేయాలని అన్నారు. బాగిర్తి పేట జిల్లా పరిషత్ పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో మరమ్మత్తులకు 4 లక్షల 20 వేలు, గూడెప్పల్లి ప్రాథమిక పాఠశాలకు 8 లక్షల 50 వేలు, మడత పల్లి జిల్లా పరిషత్ పాఠశాల, ప్రాథమిక పాఠశాలకు 3 లక్షల 95 వేలు, రంగయ్యపల్లి జిల్లా పరిషత్ పాఠశాలకు 6 లక్షల 55 వేలు రూపాయల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. భాగిర్తి పేట గ్రామంలో డ్రైనేజీ మోరిలు పగిలి పోవడం వల్ల రవాణాకు ఇబ్బంది కలుగుతుందని నూతన మోరిలు నిర్మించాలని గ్రామస్థులు చేసిన విజ్ఞప్తి మేరకు పరిశీలించిన కలెక్టర్ మోరిలు నిర్మాణానికి ప్రతిపాదనలు అందచేయాలని. ఎంపిడిఓ కు సూచించారు. గోరి కొత్తపల్లి మండలంలోని రూపిరెడ్డి పల్లి ప్రైమరీ పాఠశాలకు 3.95 లక్షలు, చిన్న కోడెపాక ప్రైమరీ పాఠశాలకు 3.70.లక్షలు, ప్రాథమికోన్నత పాఠశాలకు 10.70 లక్షలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. పాఠశాలల్లో మైదానాలను ఉపాధి హామీ పథకం నిధులతో చదును చేపట్టాలని అన్నారు. రానున్న హరితహారంలో పండ్ల మొక్కలు నాటేందుకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. చిన్న కోడేపాక పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్ వాడీ భవనం మరమ్మతులు చేపట్టాలని తెలిపారు. పాఠశాల ఆవరణలో వర్షపు నీరు నిలుస్తుందని, నీరు నిల్వ కుండా, చేయాలని ఆదేశించారు. పాఠశాలలో మైదానం చాలా పెద్దగా ఉందని మోడల్ పాఠశాలగా అభివద్ధి చేయాలని ఆదేశించారు. ఇంక చేపట్టాల్సిన పనులుంటే ప్రతిపాదనలు పంపాలని పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శామ్యూల్, ఎంపిడిఓ వెంకటేశ్వరరావు, ఎంపీఓ రామ్ ప్రసాదరావు, టిజిఈడబ్ల్యూఐడిసి ఏఈ రాజు, వి ఓ లు సుజాత, లావణ్య, సుమలత, శోభ, స్వప్న, రమాదేవి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

విత్తనాలు కొనుగోలులో జాగ్రత్తలు పాటించాలి

వ్యవసాయ అధికారి ప్రభావతి

నవతెలంగాణ-మహదేవపూర్



మండలంలోని రైతులు విత్తనాల కొనుగోళ్లలో జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవ సాయ అధికారిని ముల్కల ప్రభావతి తెలిపారు. శనివారం వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతులు డీలర్లతో సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా మాట్లాడారు. రైతులు లైసెన్స్ కలిగిన వ్యక్తుల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని తెలిపారు. విత్తనాల కొనుగోలుకు సంబంధించి రైడ్ రసీదు పొందాలని ఆ రసీదు పంటకాలం పూర్తి వరకు భద్రపరుచుకోవాలని తెలిపారు. గ్రామాలలో ఎలాంటి ప్యాకింగ్ లేని విత్తనాలు విక్రయించినచో తీసుకోకూడదని ప్యాకింగ్ లేని విత్తనాలు ఎవరైనా విక్రయిస్తే వ్యవసాయ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. విత్తనాలు కొనుగోలు చేసిన ప్రసిద్ధ పై లాట్ నెంబర్ తో పాటు తయారైన తేదీ గడువు తేదీ తప్పనిసరిగా గమనించాలని తెలిపారు. విత్తనాల డీలర్లు ఎం ఆర్ పి ధరల కంటే ఎక్కువ ధరలకు విక్రయించిన విత్తనాల కొరత సష్టించిన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ఎరువు దుకాణం తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ధర్మేందర్ రచన తో పాటు రైతులు డీలర్లు ఉన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన కారు

ఒకరు మతి...మరొకరి పరిస్థితి విషమం

నవతెలంగాణ-గణపురం



మండలంలోని లక్ష్మారెడ్డి పల్లి జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున అతివేగంగా వచ్చిన ఇండికా కారు ద్విచక్ర వాహనానికి ఢీకొట్టడంతో ఇంచర్ల రాజు (24) అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తి మామిండ్ల నరేష్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ఎస్సై మచ్చ సాంబమూర్తి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. రేగొండ మండలం జగ్గయ్యపేట గ్రామానికి చెందిన ఇంచర్ల రాజు. ఆయన స్నేహితుడు మామిండ్ల నరేష్‌లు కలిసి భూపాలపల్లి నుండి జగ్గయ్యపేటకు తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా భూపాలపల్లి నుంచి పరకాల వైపు వెళ్తున్న ఇండికా కారు అతి వేగంగా వచ్చి ద్విచక్ర వాహనానికి ఢీకొట్టడంతో రాజు, నరేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో 108 వాహనంలో వరంగల్‌లోని ఒక ప్రైవేట్ హాస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాజు మృతి చెందాడు. నరేష్ పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ తరలించినట్లు తెలిసింది. మతుని కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



దారి కోసం దౌర్జన్యం

అధికార పార్టీ నాయకుని అరాచకం

మహిళ రైతుల భూమి ఆక్రమణ

నవతెలంగాణ-మంగపేట

ఇసుక క్వారీ నుంచి లారీలు వెళ్లేందుకు అమాయకులైన మహిళ రైతులపై దౌర్జన్యం చేస్తూ వారి భూముల్లో అక్రమంగా దారులు నిర్మించడమే కాకుండా హద్దులు ఏర్పాటు చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్న అధికార పార్టీకి చెందిన నేలపట్ల చంద్రారెడ్డి పై చర్యలు తీసుకొని తమకు తమ భూములకు రక్షణ కల్పించాలని మండలంలోని బోరు నరసాపురం గ్రామానికి చెందిన మహిళ రైతులు ఎక్కటి రమాదేవి, సానికొమ్ము రమణమ్మలు బోరున విలపిస్తూ శనివారం తమ గోడును వెల్లబోసుకున్నారు. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని బోరు నరసాపురం గ్రామంలోని పంట పొలాలలో గోదావరినది వేసిన ఇసుక మేటలను తొలగించేందుకు అనుమతులు పొందిన కాంట్రాక్టర్లకు పొలాల మధ్య నుంచి ఇసుక లారీలు వెళ్లేందుకు దారికి ఇప్పించే నెపంతో అదే గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకుడు నేలపట్ల చంద్రారెడ్డి ఏ అండలేని మహిళా రైతుల భూముల్లో నుంచి దారిని నిర్మించడమే కాకుండా వారి అనుమతి లేకుండానే పోల్స్ వేసి హద్దులు ఏర్పాటు చేశాడు. ఈ విషయం తెలుసుకున్న బాధిత రైతులు ఎక్కటి రమాదేవి సానికొమ్ము రమణమ్మలు గ్రామంలోని పెద్ద మనుషులను ఆశ్రయించి చంద్రారెడ్డిని నిలదీయగా అధికార పార్టీ అండదండలతో ఆడవారని కూడా చూడకుండా తీవ్ర దుర్భాషలాడుతూ ఆ భూమి తమదేనని ధబాయిస్తున్నాడని వారు తెలిపారు. కాగా శనివారం వారి పంట పొలాల వద్దకు పాత్రికేయులను పిలిపించి చంద్రారెడ్డి పొలాలో వేసిన హద్దులను చూపిస్తూ విలపించారు. ఎక్కటి రమాదేవి, ఆమె తండ్రికి చెందిన పది ఎకరాల భూమి నుండి క్వారీకి దారిని ఏర్పాటు చేయడం వల్ల సుమారు 30గుంటల భూమి రోడ్డు ఆక్రమణలో పోయిందని తెలిపింది. సానికొమ్ము రమణమ్మ మాట్లాడుతూ ఉపాధికోసం ఊరు విడిచి వెళ్ళామని ఇదే అదునుగా భావించిన చంద్రారెడ్డి తమకు గల నాలుగు ఎకరాల పది గుంటల భూమిలో సుమారు ఎకరం భూమి ఆక్రమించాడని తన భూమిలో మట్టిని తోడి వ్యవసాయానికి పనికి రాకుండా చేశాడని కన్నీటి పర్యంతమైంది. మరో భాధితుడు గుర్రాల గణేష్ మాట్లాడుతూ రైతులకు పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు కలగకుండా అందరి ఒప్పందంతో కేవలం బండి వెళ్ళేంత వెడల్పుతో పొలాల నుండి దారి తీసుకున్నామని కానీ చంద్రారెడ్డి ఆ ఒప్పందాన్ని నుంచి సుఖ క్వారీకి దారిని ఇవ్వడం కోసం తమ పంట పొలాలను ఆక్రమించి దారి నిర్మించాడని వాపోయాడు. చంద్రారెడ్డి పై అధికారులు చర్యలు తీసుకొని అక్రమంగా ఏర్పాటు చేసిన హద్దులను తొలగించి, రక్షణ కల్పించాలని వారు వేడుకున్నారు.

ఆదిరెడ్డి మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే నివాళి

గణపురం : మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు నరహరి ఆదిరెడ్డి మతి చెందగా శనివారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వారి ఇంటికి వెళ్లి, వారి పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట గణపురం మండలం చెల్పూర్ గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
6
ఆదివారం | మే 26, 2024 | www.navatelangana.com

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి అధికారులను ఆదేశించారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో మగ్దంపురం, చెన్నారావుపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వర్షాలు సమీపిస్తున్నందున ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు 20శాతం తేమ ఉన్న వరి ధాన్యాన్ని పిఏసిఎస్, ఐ కె ఎఫ్, ఎఫ్ పి ఓ సంఘాలు బాధ్యతతో వేగవంతంగా కాంటాలు పెట్టి ఎప్పటికప్పుడు లారీలలో తరలించాలన్నారు. ఇప్పటివరకు మార్కెట్ యార్డ్‌కు 50వచ్చిన ధాన్యాన్ని మిల్లులకు తరలించామన్నారు. వర్షంతో తడిచిన ధాన్యాన్ని బాయిల్డ్ మిల్లులకు ట్యాగ్ చేసి వంద శాతం



కొనుగోలు చేస్తామని జెయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ సంజీవరెడ్డి, డిసి ఎస్ ఓ శివ ప్రసాద్ రెడ్డి, డిస్ట్రిక్ మేనేజర్ సంధ్యారాణి, ఏ ఎస్ ఓ హుస్సేన్, సి ఎస్ ఓ రత్నం, ఏ ఈ ఓ స్మిత, సొసైటీ సీఈవో రవి పాల్గొన్నారు.

ఈ నెల 27న స్పెషల్ క్యాజువల్ లీవ్

నవతెలంగాణ-భూపాలపల్లి

ఈ నెల 27వ తేదీన ప్రత్యేక సాధారణ సెలవు (స్పెషల్ క్యాజువల్ లీవ్) ను ఎన్నికల సంఘం ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నల్లగొండ-ఖమ్మం-వరంగల్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో పనిచేస్తున్న బోనఫైడ్ ఓటర్లు సీఎల్ వినియోగించు కోవాలని అన్నారు. ఆ రోజున ఓటును వినియోగించుకునే ప్రైవేటు సంస్థల ఉద్యోగులకు సెలవు అధికారికంగా ఇవ్వనప్పటికీ, విధులకు ఆలస్యంగా వచ్చేందుకు అనుమతి ఇవ్వటం, పని వేళల్లో వెసులు బాటు కల్పించడం వంటి ఏర్పాట్ల ద్వారా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం కల్పించాలని ఆయన స్పష్టం చేశారు. అన్ని ప్రైవేటు సంస్థల యాజమాన్యాలు సహకరించాలని కోరారు.

పట్టభద్రుల ఉప ఎన్నిక పోలింగ్‌కు ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

పట్టభద్రుల ఉప ఎన్నికల పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఉప ఎన్నిక ఏర్పాట్ల పై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూపాలపల్లి నియోజక వర్గం వ్యాప్తంగా 16 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, 12535 మంది పట్టభద్రుల ఉప ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. ఈ నెల 27 వ తేదీన ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని ఆయన తెలిపారు. పోలింగ్ కోసం 19 మంది పిఓలు,19 మంది ఏపీఓ లు, 38 మంది ఓపిఓలు, మైక్రో అబ్జర్వర్స్ 16 మంది, 4 గురు సెక్టార్ అధికారులను నియమించామని అన్నారు. పోలింగ్ సిబ్బందికి భోజన వసతిని ఎంపిడిఓలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి ఎన్నికల సామాగ్రిని 26వ తేదిన కలెక్టరేట్ సమావేశపు హాలులో ఉదయం 9 గంటల నుండి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు త్రాగునీరు, టెంట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల లోపలికి వచ్చే ఓటర్లను నిశితంగా పరిశీలించిన తదుపరి పోలింగ్ కేంద్రంలోనికి అనుమతించాలని, ఓటర్లను సెల్ ఫోన్లు, పెన్స్, పెన్సిల్స్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించవద్దని పేర్కొన్నారు. పోలింగ్ మొదలయ్యే ముందు బ్యాలెట్ బాక్సు లను పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో వీడియో గ్రఫీ చేయాలని తదుపరి సీల్ వేసి పోలింగ్ ప్రారంభించాలని అన్నారు. పోలింగ్ బాక్సులకు పైన, ముందు వైపు పోలింగ్ కేంద్రం నంబర్ కనబడే విధంగా అంటించాలని పటిష్టమైన మూడు తాళం చెవులు కలిగిన తాళాలను పోలింగ్ బాక్సులకు అమర్చాలని తెలిపారు. ఇప్పటివరకు పట్టభద్రుల ఉప ఎన్నికలకు 97 మంది ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ జారీ చేశామని, 96 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారని పేర్కొన్నారు. పోలింగ్ పూర్తయిన తర్వాత ఫాం 16, పి.ఓ డైరీ, డిక్లరేషన్ లను ట్రాంక్ బాక్సులో భద్రపరిచి స్ట్రాంగ్ రూమ్‌కు తరలించాలని తెలిపారు. పోలింగ్ సిబ్బందికి మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ సమయంలో శిక్షణకు హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ నరేష్, డిపిఒ నారాయణ రావు, ఆర్డీవో మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ భక్తుల రథయాత్ర

నవతెలంగాణ-ములుగు

ములుగు మండల జంగాలపల్లి గ్రామంలో హనుమాన్ మాల ధరించిన స్వాముల వారి నగర సంకీర్తన రథయాత్రను కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ కో ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్‌గౌడ్ శనివారం ప్రారంభించి ఆంజనేయ స్వామికి కొబ్బరికాయ కొట్టి స్వామి ఆశీర్వాదాలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో శేషు అయ్య, శ్రీనివాస్ అయ్యగారు, రవి, కందికొండ కుమార్, పోచమల్ల కుమార్, పోచమళ్ళ గిరి, బత్తుల అనిల్, బొమ్మగని ప్రభాకర్, పైడిమల్ల రంజిత్ కుమార్, అలువల వెంకటేష్, గై నరేష్, దొంతిరెడ్డి నవీన్‌రెడ్డి, కష్టం ప్రసాద్, రాకేష్ కుమార్, లక్కీ, రఘు తదితరులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ చర్యలు చేపడితే చర్యలు తప్పవు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకట రమణ

నవతెలంగాణ-వరంగల్

లింగ నిర్ధారణ చర్యలు చేపడితే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధి కారి వెంకటరమణ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డాక్టర్ కె వెంకట రమణ అధ్యక్షతన శనివారం పిసిపి, ఎన్డిటి జిల్లా అడ్వై జరీ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చేసే కేంద్రాలను తప్పనిసరిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకుని స్కానింగ్ మిషన్ సంబంధించిన వివరా లను రిజిస్ట్రేషన్ లో పొందుపరచుకోవాలని తెలి పినారు.గర్భిణీ స్త్రీలకు చేసే గర్భస్థ పరీక్షలు గర్భం లో ఉన్న బిడ్డ ఆరోగ్యం గా ఉన్నదా ఏమైనా అంగ వైకల్యంగా ఉన్నదా తెలుసుకోవడానికి మాత్రమే ఉపయోగించాలని సూచిం చారు. కానీ కొందరు లింగ నిర్ధారణ చేస్తున్నారని దాని ద్వారా సమాజా నికి విఘాతం కలుగుతుం దని తెలిపినారు. ఎవరై నా చట్ట వ్యతిరేకంగా ఈ గర్భస్థ లింగ నిర్ధారణ చేసి ఆడ, మగ అని తెలిపిన అనవసరమైన అబా ర్షన్లు చేసిన వారిపైన చట్టరీ త్యా చర్యలు తీసుకుం టామని తెలిపినారు. మండ ల పరిషరాములు అభ్యుదయ సేవా సమితి అధ్య క్షులు మాట్లాడు తూ సమాజంలో స్త్రీ పురుషులు అందరూ సమా నంగా ఉన్నప్పుడే ప్రకృతి పరంగా అసమానతలు ఉండవని మాట్లాడుతూ వీటిని నిబ ద్ధతతో ప్రజ



లు ,వివిధ శాఖలు సమన్వయం తో పనిచేసి ఆడ శిష్యులను రక్షించాలని, గర్భిణితో ఉన్న స్త్రీని వారి కుటుం బానికి అవగాహన కల్పిం చాలని తెలిపి నారు .జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధి కారి అనుమ తితో లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాలలో అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యం లో ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపినా రు.ఈ కార్యక్ర మంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ పద్మశ్రీ, డాక్టర్ ఆచార్య ,డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రకాష్, అభ్యుదయ సేవా సమితి అధ్యక్షు లు మండల పరిషరాములు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్ ,సాటిటికల్ ఆఫీసర్ విజయలక్ష్మి ,ఎల్ డి కంప్యూ టర్ నాగరాజు పాల్గొన్నారు.

టెక్నాలజీ బోధన, నేర్చుకునే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలి

కిట్స్‌లో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎర్రగట్టుగుట్ట కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం వాలెడిక్టరి ఆఫ్ క్వాంటమ్ ఎనెబుల్డ్ సైన్స్ అండ్ టెక్నాలజీ క్వెస్ట్ - 2024 ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ సైన్సెస్ కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ వరంగల్, పండిట్ మదన్ మాలవ్య టీచర్ ట్రైనింగ్ అండ్ లెర్నింగ్ పథకం విద్యా మంత్రిత్వ శాఖ కింద ఏర్పాటు చేయబడిన సెంటర్ ఫర్ ట్రైనింగ్ అండ్ లెర్నింగ్ నిట్ వరంగల్ సంయుక్తంగా "క్వాంటమ్ ఎనేబుల్డ్ సైన్స్ అండ్ టెక్నాలజీ-క్వెస్ట్-2024" పై ఒక వారం పాటు ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ 2024ను మే 20 నుండి 24 వరకు కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో నిర్వ హించబడినట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోకొ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిట్ వరంగల్ ఈసీఈ విభాగపు ప్రొఫెసర్, సెంటర్ ఫర్ ట్రైనింగ్ అండ్ లెర్నింగ్ ప్రొఫెసర్ టి.కిషోర్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక రెడ్డి, ఫిజికల్ సైన్సెస్ విభాగాధిపతి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.ప్రభాకరాచారి, కోఆర్డినేటర్లు, డాక్టర్ సీహెచ్.సతీష్ చంద్ర, డాక్టర్ బంటి రాయ్, కో-కోఆర్డినేటర్ డాక్టర్ కూచన శ్రీనివాస్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యఅతిథి, నిట్ వరంగల్ ఈ సి ఈ విభాగపు ప్రొఫెసర్, సెంటర్ ఫర్ ట్రైనింగ్ అండ్ లెర్నింగ్, ప్రొఫెసర్ టి.కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఎఫ్‌డిపి ప్రధాన లక్ష్యం నెరవేరి విజయవంతమైన సాంకేతిక వేదికగా రూపు దిద్దుకుందన్నారు. ప్రస్తుత స్మార్ట్ డిజిటల్ టెక్నాల జీలు, కంప్యూటర్, ల్యాప్‌టాప్, మొబైల్‌లతో సహ క్వాంటం మెకానిక్స్ సూత్రాల ఆధారంగా రూపొంది ంచబడి అభివృద్ధి చేయబడ్డాయన్నారు. ఉపాధ్యా యులు తమ బోధనా నైపుణ్యాలను మెరుగు పరచుకోవడంతో పాటు క్వాంటం ఎనేబుల్డ్ సైన్స్ టెక్నాలజీని నేర్చుకో వాలన్నారు. ఎఫ్‌డిపి పార్టిసి పెంట్లు నైపుణ్యం పెంపు కోసం చాలా నిబద్ధత, ఉత్సాహాన్ని ప్రదర్శించారని తెలిపారు. టెక్నాలజీని బోధించడం, నేర్చుకునే సామర్థ్యాన్ని ఉపాధ్యాయులు తప్పనిసరిగా కొనసాగించాలన్నారు.ఈ కార్య క్రమంలో కిట్స్ రిజిస్ట్రార్ ఎం.కోమల్ రెడ్డి, ఫిజికల్ సైన్సెస్ విభాగాధిపతి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.ప్రభాకరాచారి, కోఆర్డినేటర్లు, డాక్టర్ సిహెచ్.సతీష్ చంద్ర, (భౌతికశాస్త్రంలో అసోసియేట్ ప్రొఫెసర్) %6% డాక్టర్ బంటీ రాయ్ (భౌతికశాస్త్రంలో అసిస్టెంట్ ప్రొఫెసర్), కో-కోఆర్డినేటర్, డా. కూచన శ్రీనివాస్, ఇంగ్లీష్ ఫ్యాకల్టీ డాక్టర్ డా. గ్రేస్ శాంతి, ఫిజికల్ సైన్సెస్ డిపార్ట్ మెంట్ ఫ్యాకల్టీ వరుసగా డా. టి. మధుకర్ రెడ్డి డా. హెచ్. రమేష్ బాబు, డా. ఎస్. మారాము, డా. కె. రాజేంద్ర ప్రసాద్ డా. వి. ప్రశాంత్ కుమార్ డా. పి. శ్రీనివాసరావు డా. డి. మాధవి లత డా. ఎ. ఎస్. మల్లిక డా. ఎం. రణధీర్ కుమార్ మరియు డా. ఎం. గోపి కష్ణ, డా. ఇ . కళ్యాణ్ రావు, డాక్టర్ జి. శ్రీధర్, డాక్టర్ డి ప్రవీణ, డాక్టర్ వి సునీల్ కుమార్ మరియు అధ్యాపకులు మరియు సిబ్బంది ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 60 అధ్యాపక పార్టీసి పంట్స్ ఉత్సహంగా పాల్గొని విజయవంతంగా ముగించారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్ తప్పదు

ఇన్ స్పెక్టర్ జవ్వాజి సురేష్

నవ తెలంగాణ-హసన్‌పర్తి

ఆరుగాలం కష్టాన్నే నమ్ముకొని వ్యవసాయం చేస్తున్న రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించి నష్ట పరిస్తే విక్రయదారులపై పీడీ యాక్టు తప్పదని హసన్ పర్తి ఇన్ స్పెక్టర్ జవ్వాజి సురేష్ తెలిపారు. శనివారం మండల కేంద్రం సంస్కృతి విహార్ లోని హసన్ పర్తి రైతు వేదికలో వ్యవసాయ శాఖ, పోలీసు శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి అడ్లూరి అనురాధ అధ్యక్షతన జరిగిన ఎరువులు, ఫెర్టిలైజర్, పెస్టిసైడ్ డీలర్లకు అవగాహన సదస్సులో ఇన్ స్పెక్టర్ మాట్లాడుతూ మండల డీలర్లు వారి పరిధిలో వ్యవసాయం చేస్తున్న రైతులకు మేలైన ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు విక్రయించి వాటి వాడకంపై అవగాహన కల్పించి పంట దిగుబడికి నష్టం కలుగకుండా చూడాలన్నారు. ఎవరైనా అధిక కమీషన్లకు కక్కుర్తిపడి రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు విక్రయించి వారిని నష్టపరిచే విధంగా వ్యవహరిస్తే సంబంధిత డీలర్లు, బ్రోకర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయడమే కాకుండా పీడీ యాక్ట్ ప్రయోగించి రిమాండ్ కు తరలిస్తామని హెచ్చరించారు. రైతులు కూడా ప్రభుత్వ



అనుమతి పొందిన కంపెనీలకు చెందిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేసి అధిక పంట దిగుబడి పొంది లాభాలు అర్జించాలని కోరారు. ఏడీఏ దామోదర్ మాట్లాడుతూ మండల పరిధిలోని డీలర్లు రైతులకు విక్రయించే విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల కొనుగోలు, కంపెనీ, రైతు వివరాలను తప్పనిసరిగా తమ రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే రైతులకు విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు క్రాంతి, భాస్కర్, అనూష, కల్పన, సంధ్యతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల డీలర్లు, వ్యవసాయ శాఖ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
ఆదివారం | మే 26, 2024 | www.navatelangana.com

ఎన్టీఆర్ నగర్‌లో హనుమాన్ శోభాయాత్ర



నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లో శనివారం హనుమాన్ మూలధారణ స్వాములు పెద్ద ఎత్తున హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. ఈ శోభయాత్రకు ఎన్టీఆర్ నగర్ కాలనీలోని మహిళలు ప్రతి ఇంటి నుండి మంగళ హారతులతో హనుమాన్ స్వామికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హనుమాన్ స్వామీజీ పాలాభిషేకం నిర్వహించడంతోపాటు కొబ్బరికాయలు కొట్టారు. మొత్తానికి ఎన్టీఆర్ నగర్లో శనివారం హనుమాన్ శోభ సందర్భంగా పండగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో గురు స్వాములు చెల్పూరి యాదగిరి, గడ్డల ఉపేందర్, అబ్బరబోయిన కుమారస్వామి, కొమ్ము రంజిత్, గాజ నాగరాజు, గంధ్ర శ్రీనివాస్, మాలోతు వీరన్న, పల్లెపాటి రమేష్ రెడ్డి, కన్నె స్వాములు, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్న గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రచారం







నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు శనివారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని పట్టభద్రుల దగ్గరికి వెళ్లి జోరుగా ప్రచారం నిర్వహించారు. వర్ధన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మైస సురేష్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని పలు డివిజన్ల లోఉన్న గ్రాడ్యుయేట్ ఓటర్లను చైతన్య పరుస్తూ ఓటు హక్కు ను సద్వినియోగం చేసుకుని కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీమ్ నియోజకవర్గం ఇంచార్జి గుండెబోయిన స్వామియాదవ్, మున్సిపల్ చైర్మన్ అంగోతుఅరుణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి సిలివేరు శ్రీధర్‌యాదవ్, కౌన్సిలర్లు సమ్మెట సుధీర్, మంచాల రామకృష్ణ, తుమ్మల రవీందర్, దొమ్మటీ మల్లికార్జున్, సమ్మెట రాంబాబు, ఐత సుధాకర్,పులిశ్రీనివాస్, అన్వర్, పెద్దబోయిన దేవేంద్ర,హన్మకొండ సుధాకర్,తీన్మార్ మల్లన్న టీమ్ సభ్యులు గంగారాం, రాజయ్య, జాషువాతో పాటు తదితర కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

వరంగల్, ఖమ్మం,నల్గొండ కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యం లో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి శనివారం మండలం పలు గ్రామాలలో పట్టభద్రుల ఇంటింటికి వెళ్లి ఓటర్లను మల్లన్న కు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.కల్లెడ, రావూరు, అన్నారం షరీఫ్, ధూప తండ గ్రామాల్లో ఆయన జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదురుకోళ్ల రమేష్,సైదులు,రమేష్, నాగేశ్వరరావు, శ్రీనివాస్, అబర్ల రవి, రమేష్,సతీష్, గొడుగు రమేష్, గొడుగు బిక్షపతి, మాజీ సర్పంచ్ బాబు, మాజీ ఎంపిటిసి వీరగాని సాంబయ్య, చల్ల వెంకన్న, తిరుపతి, బంటి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టభద్రుల కాంగ్రెస్ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని పీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ అన్నారు. శనివారం 27వ డివిజన్ దయానంద కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మీసాల ప్రకాష్ మాట్లాడుతూ ప్రజల సమస్యలపై పట్టా పత్రుల సమస్యలపై అవగాహన ఉండి మాట్లాడొచ్చు తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా శారద రామకష్ణ ప్రభాకర్ కమల్ శ్రీనివాస్ విశాల్ తదితరులు పాల్గొన్నారు.

15వ డివిజన్ లో..

కాంగ్రెస్ బలపరిచినా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను గెలిపించాలని కోరుతూ శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు15వ డివిజన్ మొగిలిచర్లలో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా పట్టాబద్రుల ఇళ్లకు వెళ్లి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లో 30వేల ఉద్యోగాలు భర్తీ చేసిందని రానున్న రోజుల్లో మరిన్ని ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండేటి కొమరారెడ్డి, ఎలగొండ ప్రవీణ్, బెజ్జల కుమార స్వామి, పత్తిపాక తిరుపతి, కర్రు కుమారస్వామి, అల్లం రంజిత్, కందుల అశోక్, రాకేష్, సిరిమిల్ల శరత్ చంద్ర, సిద్ధార్థ, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయులే గోసపెడుతున్నారు. ...

వంచనగిరి గ్రామంలో ఓ వృద్ధురాలి అవేదన



నవతెలంగాణ-గీసుగొండ

రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద ముసలవ్వ పదేళ్ల క్రితం నిర్మించుకున్న ఇంటిని కూలగొట్టి దిక్కున్న చోట చెప్పుకోపో అని సమీప బంధువులె దౌర్జన్యం చెస్తు అరిగోసపెట్టడంతో గ్రామానికి సంబంధించిన గుడి కమిటీ హాల్లో వంచనగిరి గ్రామానికి చెందిన మోర్తల వీరక్క తలదాచుకుంటుంది. గీసుకొండ మండలంలోని వంఛనగిరి గ్రామానికి చెందిన మోర్తాల వీరక్క మొత్తయ్య అనే మేము కొన్నేళ్ల క్రితం తన సొంత బావగారైన మోర్తాల రాజలింగం వద్ద ఇంటి స్థలమును రూ19 వేలకు కొనుగోలు చేసి రూ 10 వెల నగదు ఇచ్చి మిగతా తొమ్మిది వేల రూపాయలకు సంవత్సరం గడువు కోరి తీసుకున్నామని ఆమె తెలిపారు,ఆ మిగితా మొత్తం రూ.9వేలు గడువులోపు ఇవ్వకపోవడంతో మోర్తాల రాజలింగం బిడ్డ మొకిడే పద్మ, అల్లుడు శివాజీలు తన భర్త అయినా మోతయ్యను ఐదేళ్లు పాలేరుగా పనిచేయించుకున్నారన్నారు. తన భర్త మొతయ్య చనిపోయినా కూడా దాన సంస్కారాలకు కూడా కనీసం ఖర్చులు కూడా కట్టి ఇవ్వలేదని, ఇది పోగా వారి వద్ద ఖరీదు చేసిన ఇంటి స్థలాన్ని తిరిగి వారికే ఇవ్వాలని ఇబ్బందికి గురి చేశారని అన్నారు. నేను నిర్మించుకున్న రేకుల ఇంటిని కూల్చి దౌర్జన్యం వృద్ధురాలు అయిన నాపై దౌర్జన్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. ఇదేమిటి అని అడిగితే నీకు దిక్కున్న చోట చెప్పుకోమని అంటున్నారని, కుల పెద్దలు,గ్రామ పెద్దలను ఆశ్రయిస్తే వారి మాటలను కూడా లెక్క చేయడం లేదన్నారు.

పట్టభద్రులపై సమస్యల పరిష్కారంలో పాలకులు విఫలం



- వారిపై రాజకీయ నాయకుల సవతితల్లి ప్రేమ
- గద్దెనెక్కాక హామీలను తుంగలో తొక్కుతున్న అభ్యర్థులు
- ఓటర్ నమోదు కోసం ఆసక్తి చూపని పట్టభద్రులు
- ఆన్‌లైన్ విధానం తెలియక ఓటు హక్కు కోల్పోయిన అర్హులు

నవతెలంగాణ-వేలేరు

ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలోనే రాజకీయ పార్టీలకు పట్టభద్రులు గుర్తుకొస్తారు. అప్పుడు ఆచరణకు నోచని హామీలన్నీ ఇస్తూ ఓటర్లను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తారు. అయితే వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో వేలేరు మండల కేంద్రంలో చాలా మంది పట్టభద్రులు ఉన్నప్పటికీ వారు ఓటు హక్కు వినియోగించుకునేందుకు విముఖత చూపడంలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలో మొత్తం 706 మంది పట్టభద్రులుగా ఓటునమోదు చేసుకున్నారు. మండల కేంద్రంలో 188, కమ్మరిపేట్ 62, శాలపల్లి 30, లోక్యతండా 16, చింతలతండ 30, గొల్లకిష్టంపల్లి 15 ఇలా మండలంలోని 12గ్రామాలలో 706 మంది ఓటర్లుగా నమోదయ్యారు.అయితే వీరిలో చాలా మంది ఓటు వేసేందుకు విముఖత చూపిస్తున్నారు. గతంలో తాము ఓటు వేసినప్పటికీ ఈసారి తమ ఓటు లేకపోవడంతో తీవ్ర నిరాశకు గురైనట్టు ఆరోపిస్తున్నారు. ఈసారి కొత్తగా ఓటు హక్కు కోసం నమోదు చేసుకునే వారితో పాటు పాతవారు కూడా మళ్లీ ఓటు హక్కు కోసం అప్లై చేసుకోవాలని అధికారులు పట్టభద్రులకు తెలియజేయడంలో తీవ్రంగా విఫలమయ్యారని వారు ఆరోపిస్తున్నారు.

గత ఎన్నికలలో ఎమ్మెల్సీలుగా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు చట్టసభల్లో పట్టభద్రుల సంక్షేమాన్ని మరచి రైతుబంధు చైర్మన్లుగా, రైతు ప్రతినిధులుగా ఇతర శాఖ మంత్రులుగా పని చేశారు. పట్టభద్రుల తరపున పని చేసే కమిట్మెంట్ ఉన్న నాయకులు రాజకీయ పార్టీలలో లేరని, రాజకీయ పార్టీలు కూడా అదే తీరును అవలంభిస్తుండటంతో పట్టభద్రులు పూర్తిస్థాయిలో ఓటు వేసేందుకు ముందుకు రావడంలేదనే చర్చ సాగుతోంది. విద్యాశాఖలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను ప్రశ్నించగా పట్టభద్రుల ఎన్నికల అప్పుడే రాజకీయ పార్టీలకు, నాయకులకు పట్టభద్రులు గుర్తొస్తారని, పట్టభద్రుల సమస్యలు పట్టించుకునే వారే లేరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టభద్రుల పట్ల, కాంట్రాక్ట్ ఉద్యోగుల పట్ల ఎమ్మెల్సీగా గెలిచిన వారు నిర్లక్ష్య వైఖరి అవలంభించడంతో ఎవరికీ ఓటు వేస్తే ఏమున్నది లాభం, వారి స్వలాభం కోసే పని చేస్తున్న నాయకులు, రాజకీయ పార్టీల తీరు మారాల్సిన అవసరం ఉందని బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఏదీ ఏమైనా అర్హులైన పట్టభద్రులు ఓటు వినియోగించుకుని రాజకీయ పార్టీల తీరును మార్చాల్సిన అవసరముంది.

గతంలో ఓటేసి ప్రస్తుతం ఓటుహక్కును కోల్పోయా : జన్నారపు లక్ష్మీనారాయణ(పట్టభద్రుడు)



గతంలో నేను ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్నా. ఈ సారి కొత్తవారితో సహా పాత వారు కూడా అప్లై చేసుకోవాలనే నిబంధనతో తాను ఓటు హక్కు కలిగిన ఉన్నాననే ఉద్దేశంతో మళ్లీ అప్లై చేసుకోలేదు. దీంతో నేను ఈ సారి ఓటు హక్కు కోల్పోయాను. అయితే అధికారులు అర్హులందరికీ అవగాహన కల్పించాల్సి ఉండగా పూర్తిగా విఫలమయ్యారు.